

మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం । 15 । ఫిబ్రవరి । 2023 । పేజీలు : 13

ఇంటింటికీ పువ్వాడ

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ

ఇంటింటికీ మోటార్ సైకిల్‌పై స్వయంగా వెళ్లి లబ్దిదారులకు అందజేత

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం బ్యూరో) : ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 2,3వ పట్టణంలో మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ చెక్కులను ఆయా డివిజన్లలోని లబ్ధిదారుల కుటుంబాలకు మంగళవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెక్కులను స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి పంపిణీ చేశారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ఉదయం 2వ టౌన్, మధ్యాహ్నం 3వ టౌన్ నందు మొత్తం 98 చెక్కులను గాను రూ.98 లక్షల విలువైన చెక్కులను మోటార్ సైకిల్ పై ర్యాలీగా వెళ్లి లబ్దిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఆయా లబ్దిదారులకు మంజూరైన రూ. లక్ష చెక్కుతో పాటు చీర, పండ్లు అందజేశారు. దీంతో లబ్దిదారులు తమ వద్దకే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా చెక్కును ఇవ్వడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు కృతజ్ఞతలు

13లో...

సంక్షేమ హాస్టళ్ల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకలెక్టర్ అనుదీప్
- ఆహార బద్రతా చట్టం ప్రకారం విజిలెన్స్ కమిటీ సమావేశం
- విజిలెన్స్ కమిటి పరిధిలోకి ప్రభుత్వం ఆహారం అందించే అన్ని శాఖలు

DIST
LEVEL VIGILANCE
EE MEETI
AGUDEM
TI
D
LL ID
V

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి) : సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని జిల్లాకలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో జిల్లాస్థాయివిజిలెన్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆహార బద్రతా చట్టం ప్రకారం విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని, కమిటిలో చర్చించిన అంశాలను తప్పక పాటించాలని చెప్పారు.కమిటి యొక్క విధులను కలెక్టర్ వివరించారు. ఆహార బద్రతా చట్టం ప్రకారం సంక్షేమ హాస్టళ్లతో పాటు ప్రభుత్వం ఆహారం అందించే అన్ని అన్ని శాఖలు విజిలెన్స్ కమిటి పరిధిలోకి వస్తాయని చెప్పారు. నాణ్యతతో పాటు బియ్యం సక్రమంగా పంపిణీ జరిగే విధంగా కమిటీ సభ్యులు బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. రేషన్ బియ్యం తీసుకోడానికి బయోమెట్రిక్ రాని లబ్దిదారుల జాబితా తయారు చేసి ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సమస్యను పరిష్కరించు విధంగాచర్యలు తీసుకోవాలిని పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. బయోమెట్రిక్ రాని వారికి సెల్ఫోనక్కు వచ్చే ఓటిపిద్వారా బియ్యం పంపిణీ చేయాలని చెప్పారు. సాంకేతిక పరమైన సమస్యలుంటే కమిషనర్ దృష్టికి తెచ్చి పరిష్కారానికిచర్యలు చేపట్టాలని సూచించారు. రేషన్కార్డు ఉన్నా

2లో...

మతాల, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న ప్రధాని

దేశం కోసం ప్రాణ త్యాగం చేసినది
రాహుల్ గాంధీ కుటుంబమే
తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ,
భద్రాద్రి రామయ్యనూ మోసం చేసిన కెసిఆర్
1000 కోట్ల హామీ ఏమైంది కేసీఆర్
: టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

మతాల ,ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న ప్రధాని

: టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

భద్రాచలం ఫిబ్రవరి 14(మనం న్యూస్) : మతాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ ప్రజా సంక్షేమాన్ని గాలి వదిలేసి , కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు. మంగళవారం రాత్రి భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమాలను, అభివృద్ధిని మరచి సంపన్న వర్గాలకు దోచిపెడుతుందని విమర్శించారు. భద్రాచలం పట్టణానికి కనీసం నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పక్షపాతం చూపిస్తున్నారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రజలను దీవించే శ్రీ సీతారామచంద్ర స్వామివారిని కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ దగా చేశాడు. బడ్జెట్లో లక్షల కోట్లు పెట్టి ఈ కెసిఆర్ ప్రభుత్వం భద్రాచలం పట్టణ అభివృద్ధికి రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్లో వీలీనం చేస్తున్న ఫామ్ హౌస్ కే కెసిఆర్ పరిమితం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న అభివృద్ధికి నోచుకోలేదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ వస్తే నీరు, నిధులు, నియామకాలు అంటూ కొట్లాడిన తెలంగాణ ప్రజలకు అన్ని విషయాల్లోనూ ముఖ్యమంత్రి కేసీఆర్ దాగా చేస్తూ తన కుటుంబానికి వేల కోట్లు దోచుపెడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగిందని, రోడ్లు, పరిశ్రమలు ,తాగునీరు , తాగునీరు రైతులకు రుణమాఫీ గిరిజలకు పోడు భూమికి హక్కుల పట్టా భూములు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన ప్రజలకు వివరించారు. భద్రాచలం శ్రీరాముల వారి ఆలయ అభివృద్ధికి 100 కోట్లు హామీ ఇచ్చిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. భద్రాచలం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావు తనపై చేసిన వ్యాఖ్యలకు ఆయన ఘాటుగానే స్పందించారు. దారుడు రాసుకునే వ్యక్తిని రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంలో దేశ సమగ్రతను కాపాడేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేశారు.

శ్రీరాముడు నడయాడిన ప్రాంతం ఇది .గొప్ప చరిత్ర కలిగిన భద్రాచలం బీఆరెస్ పాలనలో పూర్తిగా గుర్తింపు కోల్పోయింది.శ్రీరాముడికి తలంబ్రాలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్ రాలేదు.గోదావరి వరద ముంపు బాధితులను ఆదుకుంటామని కేసీఆర్ మోసం చేశాడు.వరద బాధితులకు ఇస్తామన్న 10వేలు కూడా ఇవ్వలేదు.1000 కోట్లతో అభివృద్ధి చేస్తామన్న హామీలు గాలికొదిలేశాడు.శ్రీరాముడికి మాట చెప్పి మోసం చేసినోడు బాగుపడతాడా? అని ఘాటుగా వ్యాఖ్యానించారు.పినపాక నియోజకవర్గంలో రైతుల కష్టాలు చూసి చలించిపోయా ,సీతారామ ప్రాజెక్టు కోసం తీసుకున్న భూములకు ఇప్పటికీ పరిహారం అందలేదు.సీతారామ ప్రాజెక్టు వద్ద నిర్మించే పవర్ ప్రాజెక్టు కోసం తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వలేదు.కరెంటు ఎప్పుడొస్తుందో తెలియడం లేదని రైతులు చెబుతున్నారు.ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతున్నాయని రైతులు ఆవేదన చెందారు.రోజు కూలీకి నూనె ప్యాకెట్ కూడా వస్తలేదని

మణుగూరులో టీఆరెస్ మీటింగ్ లో చేయి విరిగిన కుటుంబానికి డబుల్ బెడ్రూం, మూడెకరాలు ఇస్తామన్న నెరవేర్చలేదని మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.భద్రాచలం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న చోట మేం ఓట్లు అడుగుతాం.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఉన్నచోట మేం ఓట్లు అడగం..

ఈ సవాల్ కు కేసీఆర్ సిద్ధమా?

గ్రౌండ్ లో కాంగ్రెస్ లేదని బీజేపీ పిచ్చి కూతలు కూస్తున్నారు.భద్రాచలం వచ్చి చూడండి.. బోడి గుండుపై జుట్టు వచ్చేది లేదు.. తెలంగాణలో బీజేపీ గెలిచేది లేదు ఇళ్లు లేని ప్రతీ పేదలకు రూ.5లక్షలు ఆర్ధిక సాయం చేస్తాం అని హామీ ఇచ్చారు.కవులు రైతులకు 15వేలు ఆర్ధిక సాయం అందిస్తాం.వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు 2లక్షల రుణమాఫీ చేస్తాం,పేదలకు వైద్యం అందించేందుకు 2 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ మార్జిన్ ను 5లక్షలకు పెంచుతాం,పేదల కోసం 500 లకే సిలిండర్ అందిస్తాం.పోడు భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది.కేసీఆర్ సీఎం అయ్యాకనే 7 మండలాలు ఆంధ్రాలో కలిపారు.భద్రాచలాన్ని కుట్రపూరితంగా మూడు ముక్కలు చేశాడు. భద్రాచలంను మూడు ముక్కలు చేసిన వారిని మూడు మీటర్ల లోతు గోతిలో పాతరేయాలి అభిమానులను కోరారుభద్రాచలాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు బట్టి విక్రమార్క , ములుగు ఎమ్మెల్యే సీతక్క, స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య, మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, మల్లు రవి,సంబాని చంద్రశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

బయోమెట్రిక్ లేక బియ్యం రాలేదన్న సమస్య రావొద్దని ఆదునపేర్కొన్నారు. అవకతవకలకు పాల్పడిన డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలనుసీజ్ చేయాలని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయబడుతున్న బియ్యం ప్రజలకు సక్రమంగా సరఫరాజరుగుతున్నదా లేదా పరిశీలన చేయాలని చెప్పారు. చౌకదుకాలణాల తనిఖీపై ప్రతి సోమవారం పౌర సరఫరాల శాఖడిటిలు నివేదికలు అందచేయాలని చెప్పారు. సంక్షేమ అధికారులు వసతిగృహాలను తనిఖీ చేయాలని, మెనూ పాటిస్తున్నారాలేదా పరిశీలన చేయాలని చెప్పారు. నాణ్యతపాటించాలని, బ్రతకడానికి పెట్టడం కాదని, నాణ్యత తగ్గాదని, నాణ్యతతగ్గితే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. విజిలెన్స్ కమిటి సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేయాలని చెప్పారు. సంక్షేమహాస్టళ్లలో మెనూ పాటించాలని చెప్పారు. ఆహార తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. నూతన రేషన్కార్డులు జారీకొరకు పౌర సరఫరాల శాఖ కమిషనర్కు నివేదిక పంపాలని చెప్పారు. పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో స్టాకుపరిశీలన చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం పెట్టొద్దని ఆయనవివరించారు. హాస్టళ్లకు నిత్యావసర వస్తువులు సరఫరాకు టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్లుకు సరుకులు సకాలంలోసరఫరా చేయాలని, సక్రమంగా సరఫరా చేయని కాంట్రాక్టర్లును బ్లాకు లిస్టులో పెట్టాలని అదనపు కలెక్టరు సూచించారు.ఏడు అంగన్వాడీ ప్రాజెక్టుల్లోని 1058 అంగన్వాడీ కేంద్రాలకు చిరుధాన్యాలు అందచేస్తున్నామని, చిరుధాన్యాలు సరఫరాలపై నివేదిక అందచేయాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాట్ల ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించాలనిచెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం పక్కదారి పట్టకుండా అర్హులకు అండాలని చెప్పారు.కమిటి సభ్యులు చేసిన సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కమిటికి జిల్లాకలెక్టర్ ఛైర్మన్ గాను, అదనపు కలెక్టర్ వైస్ చైర్మన్గాగాను, జిల్లా పౌర సరఫరాల అధికారి కన్వీనర్, జిల్లా అధికారులు,స్వచ్చంద సంస్థల సభ్యులు తదితరులతో కమిటి ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల అధికారి మల్లిఖార్జున్, డిఆర్డిఓ మధుసూదన్రాజు,జడ్పి సిఈఓ విద్యాలత, సంక్షేమ అధికారి లెనీనా, పౌర సరఫరాల శాఖ డియం త్రినాధ్బాబు, ఎస్సీ అభివృద్ధి అధికారిఅనసూర్య, గిరిజన సంక్షేమ శాఖ డిడి రమాదేవి, డిఈఓ ప్రసాద్, తూనికలు కొలతల అధికారి మనోహర్, డిటి పాష,బిసి సంక్షేమ అధికారి సురేందర్, దివ్యాంగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు సతీష్, రేషన్ దుకాణ డీలర్ సంఘ అధ్యక్షులుశేఖర్బాబు, కమిటి సభ్యులు కొడాలి వెంకటేశ్వరావు, యు క్రిష్ణ, జి కుసుమ అన్నపూర్ణ పాల్గొన్నారు.

' స్మశానంలో' వృధాగా రూ.పది లక్షలు

– నిరుపయోగంగా సీతారాంపురం వైకుంఠధామం

కారేపల్లి రూరల్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : బ్రతికినంత కాలం ఎలా బ్రతికినా మరణించినప్పుడు మాత్రం ఆ వ్యక్తికి సంబంధించిన చివరి కార్యక్రమాలు గౌరవంగా జరగాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీకి వైకుంఠధామాలను ఏర్పాటు చేసింది. అయితే ఈ వైకుంఠధామాలు ఎప్పుడైతే ప్రజలకు అందుబాటులోకి వచ్చి ఉపయోగపడతాయో అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుంది. దీనికి పూర్తి విరుద్ధంగా మండల పరిధిలోని ఉమ్మడి సీతారాంపురం పంచాయతీ సమయంలో ఏర్పాటు చేసిన సీతారాంపురం వైకుంఠధామం నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తోంది. సుమారు పది లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వైకుంఠధామాన్ని నిర్మాణం చేపట్టి అవసరమైన గదులు నిర్మించి బోరు వేయించారు. అంతటితో తమ పని అయిపోయింది అనుకున్నారు. కానీ ఇక్కడ చిత్రం వేరేలా ఉంది రేకులు ఎగిరిపోయి బోరుకు మోటారు ఏర్పాటు చేయకుండా మొండి గోడలతో వైకుంఠధామం దర్శనం ఇస్తుంది. 10 లక్షల రూపాయల ప్రజాధనంతో ఇలా ఏర్పాటు చేసిన వైకుంఠధామాన్ని పునర్మించి వాడుకలోకి తీసుకురావాలని అటు ప్రజాప్రతినిధులు కానీ ఇటు అధికారులు కానీ చర్యలు తీసుకోకపోవడం బాధాకరమైన విషయం అని గ్రామస్తులు వాపోతున్నారు. కాగా కాంట్రాక్టర్ నాసిరకమైన నిర్మాణాలు చేపట్టడంతోటే ఇలా ప్రజలకు ఉపయోగపడాల్సిన వైకుంఠధామం రేకులు ఎగిరిపోయి మొండి గోడలతో దర్శనమిస్తూ శిథిలావస్థకు చేరే విధంగా ఉందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కారేపల్లి మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించిన ఆడిట్ జరుగుతుంది ఈ ఆడిట్లోనైనా అధికారులు ఈ వైకుంఠధామానికి మోక్షం కల్పిస్తారా లేక ప్రజాధనాన్ని ఎన్నాళ్లు ఇలాగనే వృధా ఉంచుతారు అని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

మధిర, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృధ్వి మరియు పారా మెడికల్ బృందం సౌయుక్తంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పలు ఆరోగ్య పధకాలతో పాటు వివిధ దీర్ఘకాలిక అనారోగ్యం నకు సంభందించిన జబ్బుల గురించి కాన్సర్ బీపీ షుగర్ గురించి సంపూర్ణముగా వివరించారు. ఈ కార్యక్రమం మధిర 2 బస్తి దవఖానా పరిధి లో ఎస్సి కాలనీ వాటర్ ట్యాంక్ పార్క్ పరిధిలో హెల్త్ మేళాలో భాగంగా ఉచిత ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసి క్యాన్సర్ వ్యాదిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా మధిర 1 సబ్ సెంటర్ పరిధిలో బాలికల హైస్కూల్ నందు విధ్యార్థిని విధ్యార్థులకు సర్వయికల్ క్యాన్సర్ గురించి పాస్ట్ ఫుడ్ లు తినకూడదు అని సంపూర్ణ ముగా వివరించారు. అదే విధంగా మడుపల్లి మహాదేవపురం దెందుకూరు ఖమ్మంపాడు సబ్ సెంటర్ లో స్కూల్ లో మరియు కాలనీ లో పలు చోట్ల హెల్త్ అవేర్ నెస్ కార్యక్రమంలు నిర్వహించి నారు. అదే విధంగా యోగ నేర్పించుటం, సైకిల్ తొక్కటం పలు ఎక్సర్ సైజ్ లు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో డా. పృథ్వి , పిహెచ్ఎన్ గోలి రమాదేవి, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్ఎస్ లంకా కొండయ్య, మడుపల్లి బస్తి దవఖాన స్టాఫ్ నర్స్ భార్గవి, మహాదేవపురం పల్లె దవఖాన, స్టాఫ్ నర్సు ఐశ్వర్య, వివధ సెంటర్స్ ఎఎన్ఎమ్ లు జయమ్మ ,లీలా ,విజయలక్ష్మి, విజయ, రాజేశ్వరి ,అరుణ, సునీలారాణి, హెల్త్ అసిస్టెంట్ లు జి శ్రీనివాస్, నాగేశ్వరావు , ఆయా పాఠశాల హెచ్ఎమ్ మరియు సిబ్బంది, ఆశ ఐకేపీ అంగన్వాడీ లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : జమీందార్ బంజర – గురవాయిగూడెం గ్రామానికి కలుపుతూ మంజూరై పోస్తున్న బీటీ రోడ్డు పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. ఆ గ్రామంలో గడ్డంవిజయ్ కుమార్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. నల్లకుంట(గ్రామం),లో దారా వారి అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న చిన్నారికి ఆశీర్వదించారు.(యువకులతో ఆత్మీయంగా పలకరించారు).ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డకుల రాజేశ్వరరావు,డాక్టర్ రమేష్, దమ్మపేట బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు,బండ్ల లక్ష్మయ్య,అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అవినీతి నియంత కుటుంబ పాలన రాజ్యమేలుతుంది

– కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో అవినీతి నియంత కుటుంబ పాలన రాజ్యమేలుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన కుడల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యుల సంక్షేమము భద్రతే లక్ష్యంగా పనిచేస్తుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కుటుంబ అవినీతి నియంత పాలనను నడుపుతున్నదని విమర్శించారు. నరేంద్ర మోడీ పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని దేశవ్యాప్తంగా ప్రతి పౌరునికి బ్యాంకు ఖాతా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్న మోడీ జన్దన్ ఖాతాల పేరుతో పేదలందరితో బ్యాంకు ఖాతాలు తెరిపించి తక్కువ ప్రీమియం తో ప్రమాద బీమా, జీవిత బీమాను పేదలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోడీ ది అన్నారు. స్వచ్ఛభారత్ క్రింద గ్రామాలలో పేద ప్రజలు కు మరుగుదొడ్ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం మరువలేనిది అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ మేకా సంతోష్ రెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ బిజెపి బచ్చోడు నాయకులు ఉపేందర్ గోవర్ధన్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన గుర్రాలచెరువు మహిళలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : అశ్వారావుపేట మండలం, గుర్రాలచెరువు గ్రామనికి చెందిన సుమారు 40 మంది మహిళలు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుని తాటి సుబ్బన్నగూడెం గ్రామంలోని వారి నివాసంలో కలిసి గ్రామ సమస్యల గురించి వినతి పత్రాన్ని సమర్పించారు. గుర్రాలచెరువు గ్రామంలో ఇంటి స్థలలు ఇవ్వాలని, గుర్రాలచెరువు స్కూల్ లో విద్యార్థులకు మంచినీటి సదుపాయం కల్పించాలని, డ్రైన్ ఏర్పాటు చేసి వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్ల రాకుండా చేయాలని అభ్యర్ధించారు. అన్ని సమస్యలకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యలు పరిస్కరించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో గుర్రాలచెరువు చెందిన దళిత యాదవ మహిళలు, వార్డ్ నెంబర్ కలపాల సరస్వతి, శ్రీను, చుండ్రు రాము , చుండ్రు నాగు, సంకురాత్రి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : నూతన సంవత్సరం సందర్భంగా పోలీస్ అసోసియేషన్ ఆద్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్ ను పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆవిష్కరించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమం సందర్భంగా అసోసియేషన్ ను అభినందిస్తూ .. పోలీస్ సిబ్బంది సంక్షేమం సంబంధించిన ఆంశలను చర్చించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా, అడిషనల్ డీసీపీ లాఆర్డర్ సుభాష్ చంద్ర బోస్ , ఆర్ ఐ రవి, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. వేంకటేశ్వర్లు, టీ.పిచ్చయ్య, మరియు అసోసియేషన్, వెల్ఫేర్ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాస్

దమ్మపేట, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ని డాక్టర్ శ్రీనివాస్ జిల్లా క్షయ నివారణ అధికారి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్షయవ్యాధికి వ్యతిరేకంగా తమ పోరాటంలో రాజకీయ పార్టీలు, కార్పొరేట్లు, పరిశ్రమలు, సంస్థలు వ్యక్తులు కలిసి రావాలని కోరుతూ 2025 నాటికి టీబీని అంతం చేయాలని ఆహ్వానించారు. క్షయ్ మిత్ర వ్యక్తులు, ఎన్జిఓలు, రాజకీయ పార్టీలు, కార్పొరేట్లు, సంస్థలు, ఎన్నికైన ప్రతినిధులు మొదలైనవి కావచ్చు, వారు టిబి రోగులకు వారి పోషకాహార అవసరాలు, మందుల కోసం 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు మద్దతు ఇవ్వాలని కోరారు. టీబీ రహిత తెలంగాణను సాధించాలనే లక్ష్యంతో ని-క్షయ మిత్రగా నమోదు చేసుకొని అశ్వారావుపేట నియోజకవర్గంలోని 181 మంది బ్యాలెన్స్ టీబీ రోగులను పౌష్టికాహారం కోసం దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని కోరారు.ఆరోగ్య సంఘం ఒక ప్రత్యేక పోర్టల్ను ఏర్పాటు చేసింది, ఇక్కడ ఆసక్తిగల వ్యక్తులు తమను తాము ని-క్షయ్ మిత్రగా నమోదు చేసుకోవచ్చు: డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. నిక్షయ. ఇన్. తెలియజేశారు ఈ కార్యక్రమంలో పైడి వెంకటేశ్వర్లు జెడ్పీటీసీ, డాక్టర్ మణిదీప్, ప్రసాద్ టిబి సూపర్వైజర్ పాల్గొన్నారు.

మహ్మదాపురం 189 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కాపాడండి

– తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన స్థానికులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని 189 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని మహమ్మదాపురం గ్రామపంచాయతీ శివారు బోడతండ చెందిన బోడ రవి తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు189 సర్వే నెంబర్లు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కొందరు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపట్టారని వాటిని తొలగించడంతోపాటు మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని తాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.మహమ్మదాపురం గ్రామానికి చెందిన గార్ల కృష్ణ అనే వ్యక్తి మాదిరిపురం స్టేజీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నివాసం ఏర్పరచుకొని భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు అతనిపై చర్య తీసుకోవాలని తాసిల్దార్ డి పుల్లయ్య ను కోరారు.

తప్పిపోయిన మహిళ ఆచూకీ లభ్యం



కూసుమంచి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : కూసుమంచి మండలంలోని ఆయా గ్రామ ప్రజలకు విజ్ఞప్తి, గీతాంజలి అనే మహిళ 2013లో తన మానసిక పరిస్థితి సక్రమంగా లేనందున తప్పిపోయి, మహారాష్ట్రలోని నాగపూర్ లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉంది. ఈ క్రమంలో ఆమె మానసిక పరిస్థితి మెరుగు పడడంతో ఆమె పేరు గీతాంజలి అని కూసుమంచి అని చెప్పడంతో డాక్టర్ కూసుమంచి సీఐ కంది జితేందర్ రెడ్డికి ఫోన్ ఆ మహిళ ఆసక్తి గురించి చెప్పినారు. ఈ సందర్భంగా సిఐ స్పందిస్తూ, మండలంలోని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, ఎవరైనా సిఐ ని సంప్రదించాల్సిందిగా కోరనైనది. కూసుమంచి పోలీస్ శాఖ, కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి సెల్ నెంబర్ 8712659132, ఈ నెంబర్కు సంప్రదించాల్సిందిగా కోసుమంచి పోలీస్ శాఖ కోరనైనది.

సత్తుపల్లి నియోజకవర్గంలో డీఎంఎఫ్టీ నిధుల నుండి రూ. 54 కోట్లు మంజూరు

– నియోజకవర్గ ప్రజల పక్షాన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సత్తుపల్లి నియోజకవర్గంలోని మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో భాగంగా గ్రామాల్లో సిసి రోడ్లు, బిటి రోడ్లు, మెటల్ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు నియోజకవర్గ ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి కార్యక్రమాల కొరకు డిఎంఎఫ్టీ నిధుల నుండి 54 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నియోజకవర్గాల ప్రజల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ఎంపీటీసీలు వారి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పలు సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని తమ దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విజ్ఞప్తి చేయగా పనులకు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

సత్తుపల్లి నియోజకవర్గంలోని మండలాల్లో మంజూరైన పనుల వివరాలు:

సత్తుపల్లి రూరల్ మండలం: సత్తుపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో 36 సీసీ రోడ్ల నిర్మాణాలకు 1 కోటి 50 లక్షల 70 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అదేవిధంగా

మండలంలో మంజూరు అయిన కమ్యూనిటీ హాల్‌లు: తుంబూరు ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, బేతుపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, నారాయణపురం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, రేజర్ల ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణానికి 25 లక్షలు, సదాశివునిపాలెం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, కాకర్లపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, రుద్రాక్షపల్లి ఎస్టీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, రూపాయలు, బుగ్గపాడు ఎస్టి కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, సిద్ధారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, రామానగరం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, గంగారం ఎస్సీ కమిటీ హాల్ 25 లక్షల రూపాయలు నిర్మాణ పనులకు మొత్తం 2 కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.

వేంసూరు మండలం: వేంసూరు మండలంలోని గ్రామాలలో 41 సిసి రోడ్ల నిర్మాణాలకు ఒక కోటి 79 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.

మండలంలో మంజూరైన కమ్యూనిటీ హాల్ : మండలంలోని దిద్దుపూడి, భరణిపాడు, కందుకూరు, వెంకటాపురం, లచ్చన్నగూడెం, మర్లపాడు, వేంసూరు, రామన్నపాలెం, బీరపల్లి, లింగపాలెం, భీమవరం, కుంచపర్తి ఎస్సీ కమ్యూనిటీ హల్ లకు, అడసర్లపాడు (మాల), అడసర్లపాడు (మాదిగ) కమ్యూనిటీ హాల్ లకు ప్రతి కమ్యూనిటీ హాల్ కు 25 లక్ష రూపాయలు చొప్పున 14 కమ్యూనిటీ హాల్ లకు మూడు కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరయ్య అని తెలిపారు.

పెనుబల్లి మండలం:–

పెనుబల్లి మండలంలోని గ్రామాల్లో 62 సిసి రోడ్ల నిర్మాణాలకు రెండు కోట్ల 93 లక్షల 50 వేల రూపాయలు మంజూరయ్యాయని అదే విధంగా మండలంలోని గౌరారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు ఏరుగట్ల ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు గణేష్ పాడు ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు పెనుబల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు చింతగూడెం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు మండాలపాడు ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు లంకపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు టేకులపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు గంగదేవి పాడు బీసీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు కోండ్రుపాడు ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు, పాత కుప్పిన కుంట్ల ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఐదు లక్షలు లింగగూడెం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 15 లక్షలు టేకులపల్లి బీసీ కమ్యూనిటీ హాల్ 15 లక్షలు లంకపల్లి బీసీ కమ్యూనిటీ హాల్ 10 లక్షలు మొత్తం 14 కమ్యూనిటీ హార్లకు రెండు కోట్ల 95 లక్షల రూపాయలు మంజూరయ్య అన్నారు.

కల్లూరు మండలం :– మండలంలోని గ్రామాల్లో 85 సిసి రోడ్ల నిర్మాణాలకు మూడు కోట్ల 99 లక్షల రూపాయలు మంజూరయాన్ని తెలిపారు

కల్లూరు మండలంలో మంజూరైన కమ్యూనిటీ హాల్:–

కల్లూరు అంబేద్కర్ నగర్లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 40 లక్షలు, కల్లూరు లోని రామనగర్ లో బీసీ కమ్యూనిటీ హాల్ కు 25 లక్షలు పేరువంచ ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు చెంద్రుపట్ల ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు లింగాల ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు ఎర్రబోయినపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 40 లక్షలు చెన్నూరు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మాల 25 లక్షలు చెన్నూరు ఎస్సీ కమ్యూనిటీ హాల్ మాదిగ 25 లక్షలు పెద్ద కోరుకొండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు చిన్నకోరికండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 40 లక్షలు టి వెంకటాపురం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు విజ్ఞ నారాయణపురం ఎస్సీ కమిటీ హాల్ 25 లక్షలు ముత్యారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు గన్నవల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు హనుమాతాండ ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు కప్పల బంధం ఎస్సీ కమిటీ హాల్ 25 లక్షలు మొత్తం 16 కమ్యూనిటీ హాళ్ళకు నాలుగు కోట్ల 45 లక్షల రూపాయలు మంజూరయ్యాని తెలిపారు.

తల్లాడ మండలం:–

తల్లాడ మండలం గ్రామాలలో 49 సిసి రోడ్ల నిర్మాణాలకు రెండు కోట్ల 15 లక్షల రూపాయలు అదేవిధంగా మండలంలోని గొల్లగూడెం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు పినపాక బీసీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు , పినపాక ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు తల్లాడ నారాయణపురం ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు మల్లవరం ఎస్సీ కమిటీ హాల్ 25 లక్షలు కలకోడి మా ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు ముదునూరు ఎస్సీ కమిటీ హాల్ 25 లక్షలు పూర్ణవల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు నూతనకల్ ఎస్సీ కమిటీ హాల్ 25 లక్షలు మిట్టపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 25 లక్షలు తల్లాడ బీసీ కమ్యూనిటీ హాల్ కు 50 లక్షలు మొత్తం 12 కమ్యూనిటీ వాళ్లకు మూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలియజేశారు. అదేవిధంగా కల్లూరు మండలంలోని లింగాల నుండి చెన్నూరు మీదుగా పాత ఎర్రబోయినపల్లికి 4 కోట్ల రూపాయలు, వేంసూరు మండలంలోని మర్లపాడు నుండి అమ్మపాలెం బీటీ రోడ్డుకు 4 కోట్ల రూపాయలు, తల్లాడ మండలంలోని మంగాపురం నుండి నారాయణపురం వరకు బిటి రోడ్డుకు 2 కోట్ల 80 లక్షలు, కూర్నవల్లి నుండి పుణ్యాపురం వరకు 2 కోట్ల 10 లక్షలు, పెద్ద కోరుకొండి నుండి పోచారం కు రెండు కోట్ల రూపాయలతో మొత్తం 5 బీటీ రోడ్లకు 14 కోట్ల 90 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. అదేవిధంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో స్టేడియం నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు ఇతర అభివృద్ధి పనులకు మరో 3 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.

నేడు వైరా నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : వైరా నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 15న బుధవారం వైరా పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సమీప మైదానంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి వైరా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

అపార్ట్మెంట్ వాచ్మెన్లకు లేబర్ చట్టం ప్రకారం జీతాల సాధన కోసం జీఓ కాపీల అందజేత

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : అపార్ట్మెంట్ వాచ్మెన్లకు లేబర్ చట్టం ప్రకారం జీతాలివ్వాలని కోరుతూ ఇటీవల సమైక్య రజక సంఘం అనుబంధ అపార్ట్మెంట్ల వాచ్మెన్ ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ ను కలసి వినతిపత్రం అందజేశారు. దీనికి కొనసాగింపుగా కలెక్టర్ కార్యాలయం లేబర్ ఆఫీసర్ నుండి సంఘ నాయకులకు ఫోన్ చేసి ఆఫీస్ కు మంగళవారం రోజు రావాలని పిలుపు రావడంతో మాజీ కౌన్సిలర్, సమైక్య రజక సంఘం సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో లేబర్ ఆఫీస్ ఉద్యోగులను కలిశారు. ఈ సందర్భంగా కార్మిక చట్టం ప్రకారం జీతాలు ఇచ్చేందుకు జీవో కాపిలను నాయకులకు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అపార్ట్మెంట్ ల వాచ్మెన్ల సంఘం గౌరవ అధ్యక్షులు తెనాలి వీరబాబు, ఖమ్మం వన్ టౌన్ అధ్యక్షులు పగిడిపల్లి సంపత్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి తెనాలి నరసింహా రావు, టూ టౌన్ అధ్యక్షులు మాచార్ల యాలాద్రి, కార్యదర్శి వల్లంకొండ రామారావు, సభ్యులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో

పోలీస్ రాత పరీక్ష మెటీరియల్ అందజేత

మణుగూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖచే నిర్వహించబడిన రిక్రూట్మెంట్ ర్యాలీ కొరకు పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు 3 నెలల పాటు సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో మణుగూరు ప్రాంత సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల పిల్లలకు, స్థానిక, భూనిర్వాసితుల, మరియు పరిసర గ్రామాల యువతీ యువకులకు కార్పొరేట్ సామాజిక భాద్యతలో భాగంగా శారీరక ధారుఢ్య శిక్షణ ఇవ్వగా పోలీస్ రిక్రూట్మెంట్ ర్యాలీలో ఫిజికల్ టెస్ట్ నందు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు తదుపరి నిర్వహించబడే వ్రాత పరీక్షల నిమిత్తం మంగళవారం నాడు జిఎం కార్యాలయ ప్రాంగణంలో ఉచిత శిక్షణ నిమిత్తం ఏరియా జనరల్ మేనేజర్ డి రాంచందర్ చే రాత పరీక్షలకు సంబందించిన పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ డి రాంచందర్ అభ్యర్థులతో పరిచయ కార్యక్రమం అనంతరం ప్రసంగిస్తూ సింగరేణి యజమాన్యం తమ వంతు సామాజిక భాద్యతగా పట్టణ మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేబట్టుతున్నది. సింగరేణి కుటుంబాల మహిళలతో సమానంగా స్థానిక మరియు పరిసర గ్రామాల మహిళలకు అనేక రకాల వృత్తి విద్యల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం వలన ఎందరో మహిళలు స్వయం ఉపాధి పొందుతున్నారు. అలాగే నిరుద్యోగ యువతకు పోలీసు,ఆర్మీ శాఖల్లో ఉచిత శిక్షణ ఇవ్వడంలో ఆయా శాఖల్లో ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడ్డారు, కావున సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది పోలీస్ రిక్రూట్మెంట్ ర్యాలీ నందు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.రాత పరీక్షలలో కూడా ఉత్తీర్ణత సాధించేందుకు గాను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే కోచింగ్ క్లాసులు సిఈఆర్ క్లబ్ నందు ఫిబ్రవరి 15 ఉదయం 9.00 నుండి మధ్యహాన్నం 1.30 వరకు నిర్వహించబడును అలాగే రిటెన్ టెస్ట్ కొరకు స్టడీ మెటీరియల్ ను కూడా సిఈఆర్ క్లబ్ లైబ్రరీలో అందుబాటులో ఉంచడం జరుగుతుంది.ఈ కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకొని శ్రద్ధగా చదివి ఆయా సబ్జెక్టను ఆకళింపు చేసుకొని పోలీస్ శాఖలో ఉద్యోగ అర్హత పొందడం ద్వారా జీవితంలో స్థిరపడి తద్వారా సింగరేణికి, కన్నవారికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టు జిఎం డి.లలిత్ కుమార్ ,ఏజెంట్ కేపియూజి జి నాగేశ్వర రావు , డిజిఎం పర్సనల్ ఎస్.రమేశ్ ,సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ ,గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్ రావు , అబ్దుల్ రావూఫ్ , బానొత్ కృష్ణ , వీరభద్రుడు ,స్పొరట్స్ అసిస్టెంట్ సుపర్వైజర్ జాన్ వెస్లీ మరియు శిక్షణ పొందుటకు వచ్చిన అభ్యర్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గంగ బండ తండాలో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కూసుమంచి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మండలంలోని గంగబండ తండాలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు జరిగింది. మృతి చెందిన వ్యక్తి పేరు వడిత్య శివ 24 సం . తండ్రి పేరు పీకియా. తల్లి పేరు మంగమ్మ. మృతికి గల కారణాలు, అతి చిన్న వయసులోనే మద్యానికి బానిసై, మద్యం మత్తులో ఉరి వేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు, కూసుమంచి మండలంలో మద్యం ఏరులై పారటం వలన, యువత మద్యానికి బానిసలు అవుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు, మద్యం లేకుండా చేస్తే యువకులు బాగుపడతారని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఆలోచించి, మద్య నిషేధం అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎమ్మెల్యే మెచ్చాను కలిసిన తహసీల్దార్

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : అశ్వారావుపేట తహసీల్దార్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన విల్సన్ ఈరోజు అశ్వారావుపేట ఎమ్మెల్యేమెచ్చా నాగేశ్వరరావు నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలపై ఇరువురు చర్చికున్ననారు.. అలాగే గుర్రాలచెరువు గ్రామ ప్రజలు రేషన్ తీసుకోవడం కోసం అశ్వారావుపేట రావాల్సి వస్తుండటంతో గుర్రాలచెరువు లో రేషన్ అందించేలా ఏర్పాటు చేయాలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి

తల్లాడ, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో చెందిన ఇనపనూరి మాణిక్యం కుటుంబానికి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి మంగళవారం 50 వేల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో రుణము పొందిన ప్రతి సభ్యుడికి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రతి సభ్యుడికి సొసైటీ నుండి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తామని తెలిపారు. సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులందరూ సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఇప్పటికే సొసైటీ పరిధిలో నూతన సభ్యులకు రుణాలను అందజేశామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ ఒగ్గు నరసింహారెడ్డి ఇనపనూరు పుల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందించిన శివాలయం పాలకవర్గం

కూసుమంచి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, కూసుమంచి గ్రామంలో గల గణపేశ్వరాలయం పాలకవర్గం వారు, మహాశివరాత్రి శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి కి క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందువల్ల, అందుబాటులో లేకపోవడం వలన వ్యక్తిగత సహాయకులు ఓ. శ్రీనివాస రెడ్డి కి ఆహ్వాన పత్రికను పాలకమండలి చైర్మన్ కొక్కరేని వీరస్వామి నాయకత్వంలో ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గణపేశ్వర ఆలయ చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి. మరియు ఆలయ కమిటీ సభ్యులు. అరవ్వపలి వెంకటేశ్వర్లు. నెల్లూరి సత్యం. కట్ల ముత్తయ్య. నల్లగాటి నాగన్న. నాగిరెడ్డి సునీత రవీందర్ రెడ్డి. తో పాటుగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య. బిఆర్ఎస్ కూసుమంచి గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కరేని సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యత

– ఐజెయుతో అనుబంధం విడదీయలేనిది : డైరీ ఆవిష్కరణలో మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో టీయుడబ్ల్యూజె (ఐజేయు) 2023 డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐజెయుతో అనుబంధం విడదీయలేనిదన్నారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐజెయు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఐజెయు అధ్యక్షులుగా ఉన్న కె. శ్రీనివాసరెడ్డితో మా కుటుంబానికి ముఖ్యంగా మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావుకు మంచి అనుబంధం ఉందని వారిద్దరు ఉద్యమ సహచరులని అజయ్ కుమార్ తెలిపారు. డైరీ రూపొందించడం నిజంగా అభినందనీయమని వరుసగా గడచిన ఎనిమిదేళ్లుగా డైరీ తీస్తున్న ఖమ్మంజిల్లా కమిటీకి మంత్రి అభినందనలు తెలిపారు. ఆవిష్కరణ సభలో బజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి అజయ కుమార్కు సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సుమారు ఆరు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఐజెయు కృషి చేస్తుందని రాంనారాయణ తెలిపారు. డైరీకి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆవిష్కరణ సభలో మేయర్ పునుకొల్లు నీరజ, ఎఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, ఆర్జేసీ విద్యా సంస్థల చైర్మన్ ఆర్జేసీకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి శివ, రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణ మురారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెసక్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, అక్రిడేషన్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, మీడియా ప్రతినిధులు మోహినుద్దీన్, సాగర్, వాసు, సత్యనారాయణ, తాళ్లూరి మురళి, జనార్ధనాచారి, బసవేశ్వరరావు, ఉపేందర్, తాతా శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్, చిన్నా, జాకీర్, సుధాకర్, మేడి రమేష్, కనటం శ్రీనివాస్, ఆంజనేయులు, మధులత, శీలం శ్రీనివాస్, గోపాలరావు, వెంకట్, అయ్యప్ప పాల్గొన్నారు.

బీజేపీని గ్రామాలల్లోకి రాకుండా అడ్డుకోవాలి

– ఎంఎస్‌పి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ.

తల్లాడ, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీని గ్రామాల్లో తిరుగుతున్న నాయకులు ఎటువంటి ఉపయోగం లేదని గ్రామాల్లో బిజెపి నాయకులు రావద్దు అని ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి అన్నారు ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ, బిసి జన గణన మరియు బిసి జనాభా అనుగుణంగా రిజర్వేషన్ల పెంపుదల లాంటి దేశంలో అత్యంత ప్రధానమైన సమస్యలు ఉన్నప్పటికీ బిసి కుల వ్యక్తిగా ప్రధాని పీఠంపై కూర్చొని ఆయ జాతుల ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని ...తల్లాడ మండల కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు ఇసినేపల్లి అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు.మొదటి నుండి రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నట్లు నటించి,అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి 8 సంవత్సరాలైన పార్లమెంటు లో బిల్లుపెట్టకుండా జాప్యం చేస్తుంది.దాదాపు మూడు దశాబ్దాల ఉద్యమకాలంలో మాదిగ మరియు ఉపకులాల ప్రజలు శాంతియుతంగా నిరసన తెలుపుతూ ఇచ్చిన హామీని నెరవేర్చమంటే ఈ బీజేపీ గూండాలు దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమలుచేయకపోతే గ్రామాలల్లో అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేసి రాబోయే ఎన్నికల్లో బీజేపీ ని రాజకీయంగా సమాది చేసి మాదిగల సత్తా చాటతామని ఇసినేపల్లి అశోక్ మాదిగ అన్నారు. హైదరాబాదు-విజయవాడ రహదారి దిగ్బంధం చిన్న ఉదాహరణ అని,బీజేపీ ఇంకా చాలా చూడాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కత్తి సాయి మాదిగ,మండల నాయకులు తడికమల్ల పుల్లారావు మాదిగ,మారెంపూడి రవీంద్ర మాదిగ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు మారెంపూడి శ్రీనివాస్ మాదిగ,అజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ సిబ్బందికి పెండింగ్ జీతాలు ఇప్పించాలి

జెడికి వినతి పత్రం అందజేత

మణుగూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మణుగూరు ఏరియా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మిక సిబ్బందికి పెండింగ్ జీతాలు ఇప్పించాలని కోరుతూ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ జాయింట్ డైరెక్టర్ సూర్య శ్రీ కు వినతి పత్రం అందజేశారు. గత సంవత్సర కాలంగా పెండింగ్ జీతాలు రాక అప్పులతో కుటుంబాలను పోషించుకుంటున్నామని కార్మికులు వాపోయారు. జీతాలు సకాలంలో రాకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు తీర్చలేక నాన అవస్థలు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నతాధికారులు స్పందించి తమకు పెండింగ్ జీతాలు ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కార్మికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శిరీష, మెటర్నిటీ చైల్ ఆఫీసర్ చైతన్య, 100 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎండి గౌస్, ఐఎఫ్టియు అనుబంధ మణుగూరు ఏరియా తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్యదర్శి యం కేదారి, వెంకన్న, తిరుమల రావు,వెంకటేశ్వర్లు, భవాని, జోష్ణ, మీనా, సాయి లక్ష్మి,మణి, మంగా, విజయ, అన్నపూర్ణ, పద్మ, ఝాన్సీ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర మూలమలుపు

– కనిపించని ప్రమాద హెచ్చరిక బోర్డులు



ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : కొత్తగూడెం నుండి ఆళ్లపల్లి ప్రధాన రహదారిలో అనేక మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయని వాటి వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు లేక వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతు ప్రమాదాలకు గురి అవుతున్నారని మండల ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ మార్గం గుండా నిత్యం ప్రజలు అనేకమంది వాహనాలలో ప్రయాణాలు సాగిస్తున్నారని, ఈ మార్గంలో ప్రమాదకరమైన మూలమలు ఉండడం తో వాటివద్ద సరైన ప్రమాదక హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో పలువార్లు వాహనదారులు ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు పోగొట్టుకొన్న వారు లేకపోలేదు, మరికొందరు మరణించిన దాఖలు కూడా ఉన్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గ్రామాలకు దిక్సూచి బోర్డు సరిగా లేక రాత్రివేళ కొత్తగా వచ్చే వాహనదారులు గ్రామాల పేర్లు తెలియక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి సదరు గ్రామాలు, మూలమలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా ప్రమాద హెచ్చరిక బోర్డులు, గ్రామాల సూచిక బోర్డులు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలు వాహనదారులు కోరుకుంటున్నారు.

మార్కోడు నుండి బోడయికుంట మార్గంలో కోతలు

మార్కోడు గ్రామం నుండి నడిమిగూడెం బోడయికుంట వెళ్లాలంటే జల్లేరు వాగు పై గల బ్రిడ్జి దాటవలసిందే కానీ బ్రిడ్జి చివర కోతకు గురి అవుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు రాబోవు రోజులలో కురిసే వర్షాలకు పూర్తిగా తెగి రాకపోకలు నిలిచిపోక ముందే సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోనీ కోతకు గురైన గుంతను పూడ్చాల్సిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు,

హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేసిన కార్యకర్తలకు,ప్రజలకు ధన్యవాదాలు

– మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్

మణుగూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మణుగూరు కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఫిబ్రవరి 13 .2023 నా మండలంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే పోదెం వీరయ్య గారి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించిన హాథ్ సే హాథ్ జోడయాత్ర ను మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు అందరు హనుమాన్ గుడి దగ్గర స్వాగతం పలికి యాత్రగా వొచ్చి అంబేద్కర్ సెంటర్ కార్నర్ మీటింగ్ ను విజయ వంతం చేసిన మండల ప్రజలకు,రేవంత్ అన్న సందేశాన్ని, యాత్ర ను కవర్ చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మిత్రులకు,భద్రత కల్పించిన మణుగూరు పోలీస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటీబోయినా నాగేశ్వరరావు, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్బీరం సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, మైనార్టీ మండల నాయకులు షేక్ లతీఫ్, యువజన నాయకులు గుండాల శివ, లాలు, సోలం శివ తదితరులు పాల్గొన్నారు.

హాత్ సే హాత్ జోడోయాత్ర విజయవంతం చేద్దాం

– కాంగ్రెస్ పార్టీ నాయకులు

మధిర, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు సిఎల్పీ నేత మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క చేపట్టిన హత్ సే హత్ జొడో చెయో చెయో కలుపుదాం దేశాన్ని కాపాడుదాం రాహుల్ గాంధీ స్ఫూర్తితో చేపట్టిన పాదయాత్రకు మధిర మండలం నుంచి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురా శెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్త ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మండల ఏస్ సి సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు, మండల బిసి సెల్ అధ్యక్షులు చిలివెరు బుచ్చిరామ్ ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలురి సత్యనారయణ రెడ్డి, పారుపల్లి విజయ్, మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ ఫయాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానవత్ రమణ నాయక్, సర్పంచ్లు పులిబండ్ల చిట్టిబాబు, షేక్ మధర్, ఆయేషాకమాల్ ,సోషల్ మీడియాచైర్మన్ షేక్ జహంగీర్, పుట్టా పుల్లారావు, బండారు నర్సింహారావు ,తలుపుల వేంకటేశ్వర్లు, షేక్ కరిముళ్ళా, సంపసాల రామకృష్ణ ,కోటా నాగరాజు, మాగం ప్రసాద్, మై లవరపు చక్రి, అదిములం శ్రీను, తదితరలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

– జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి) : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణపై మంగళవారం ఆమె షెడ్యూలు విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు జరుగనున్న ప్రాక్టికల్పరీక్షలు నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 61 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మూడు దశలగా జరుగు ఈప్రాక్టికల్ పరీక్షలకు ఒకేషన్ కోర్సు చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులు 2363 మంది, ఒకేషనల్ రెండవసంవత్సరం చదువుతున్న విద్యార్థులు 1943 మంది అలాగే సెకండ్ ఇయర్ చదువుతున్న జనరల్ విద్యార్థులు 5073మంది మొత్తం 9379 నుంది విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆమె చెప్పారు. ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించడంజరుగుతుందని చెప్పారు. మూడు దశలగా నిర్వహించనున్న ఈ పరీక్షలు మొదటి దశ ఈ నెల 15వ తేదీ నుండి 20వతేదీ వరకు, రెండవ దశ ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు, మొదటి దశ ఈ నెల 26వ తేదీ నుండి వచ్చే నెల2వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని ఆమె తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు జిల్లాస్థాయిలోముగ్గురు అధికారులు, అలాగే రెండు ఫ్లెయింగ్ స్వాడ్స్, 16 మంది డిపార్ట్ మెంటల్ అధికారులు, 27 మంది ఛీఫ్సూపరిండెట్లు విధులు కేటాయించినట్లు చెప్పారు. విద్యార్థులు ఏదేని, సలహాలు సూచనలు కొరకు 7997994366, 9490969965 ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూము నెంబర్లు లకు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలనిఆమె సూచించారు.

ఇంటి పన్ను, నీటి పన్ను కట్టని వారికి అవగాహన కల్పించిన మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఇంటి పన్ను నీటి పన్ను కట్టని వారికి సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కే. సుజాత అవగాహన కల్పించారు. ఇంటి పన్ను వసూలు చేపిస్తు అలాగే రోడ్ల విస్తరణలో భాగంగా అధికారులతో కలిసి కొలతలు కొలిపించారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు బిఆర్ఎస్ నాయకులు నరుకుళ్ల శ్రీను సురేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన మధిర బార్ అసోసియేషన్

మధిర, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): పురాతనమైన మధిర కోర్టు స్థానంలో కొత్త కోర్టు భవనాలు నిర్మాణాల నిమిత్తం 21 కోట్లు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు ని మంగళవారం మధిర బార అసోసియేషన్ సభ్యులు మరియు హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ ను ఖమ్మం లో కలిసి అభినందించారు.. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరలో మధిరలో నూతన భవనాల్ని అధునాతన సౌకర్యాలతో నిర్మించుకొని కోర్టు కార్యకలాపాలు కొత్త భవనంలో నిర్వహించాలని ఈ సందర్భంగా న్యాయమూర్తి కోరారు.

ఆయుష్మాన్ భారత్ అవగాహన కార్యక్రమం

– మెడికల్ ఆఫీసర్ ప్రియాంక

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా సైక్లింగ్ ఫర్ హెల్త్ మెడికల్ ఆఫీసర్ ప్రియాంక ఆధ్వర్యంలో మంగళవారం పిహెచ్సి ఎర్రగుంట నందు విద్యార్థులచే సైక్లింగ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా సైక్లోథోన్ (సైక్లింగ్ ఫర్ హెల్త్) గురించి అవగాహన కల్పించి, సైకిల్ పై తొక్కుతూ ఆయుష్మాన్ భారత్ ప్లే కారడ్స్ తో ర్యాలీ తీసి, యోగా గురించి అవగాహన కల్పిస్తూ, సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయి, పి హెచ్ ఎన్ పోలమ్మ, ఎస్ ఎన్ నాగమణి, ఎంపీహెచ్ఎస్ నాగేశ్వరరావు, శరరాణి, ఫార్మసిస్ట్ ప్రసాద్, కిరణ్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణ, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎంఎల్ఏ రాములు నాయక్ ప్రత్యేక పూజలు

– నూతన ఛైర్మన్ గా కొదుమూరి కోటేశ్వరరావు నియామకం

కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి) : జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన చైర్మన్ గా మంగళవారం కొదుమూరి కోటేశ్వరరావును నియమించారు. ఆయనతోపాటు ఆరుగురు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు . ముందుగా ఆలయాన్ని సందర్శించిన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ కు ఘనంగా పూర్ణకుంభంతో ఆలయం ఈవో చంద్రశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో పూజలు జరిపించారు. కొదుమూరి కోటేశ్వరరావును, కమిటీలోని ఆరుగురు సభ్యులను ధర్మకర్తలను ఎంఎల్ఏ లావుడియా రాములు నాయక్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, రోకటి రంగారావు,యల్లంకి సత్యనారాయణ, జడ్పిటిసి భూక్య కళావతి, మండల ఎంపీపీ లావుడియా సోని, రైతు బంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యదలపల్లి వీరభద్రం, రామిశెట్టి రాంబాబు, బెల్ సింగ్ (ఇన్స్పెక్టర్– ఎండోమెంట్)హరిచంద్ర శేఖర్ ,(ఈఓ ఏడోమెంట్) బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ , మాజీ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు , పాపకొల్లు ఎంపీటీసీ స్వాతి , స్థానిక సర్పంచ్ బాదావత్ లక్ష్మి , జూలూరుపాడు ఎంపీటీసీ పెండేలా రాజశేఖర్, పెండ్యాల విజయ భాస్కర్ , ఆర్యవైశ్య సంఘం మహిళా నాయకురాలు తొండపు మణి , ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తొండపు సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ఎస్కే మైబు గారు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పనితి వెంకటేశ్వర్లు, మోదుగు రామకృష్ణ, వేల్పుల నరసింహారావు,ఎస్టీ సెల్ బానోతు ధర్మ , కో ఆప్షన్ లతీఫ్, మైనారిటీ ముస్లిమ్స్ మండల అధ్యక్షుడు ఎస్.కె సుభాని, దుద్దుకూరు కృష్ణ ప్రసాద్, రామిశెట్టి నాగేశ్వరావు,చాపలమడుగు రామ్మూర్తి, కొమ్మిని పాండు గారు, తాలూరి రామారావు, తిరుపతి, ప్రభాకర్, పోతురాజు నరసింహారావు , మరియు గౌరవ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు గ్రామ అధ్యక్షులు, అనుబంధ శాఖ నాయకులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏజెన్సీ ఆణిముత్యం గోసంగి దుర్గ భవాని

– ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ లో గోల్ మెడల్

ALL INDIA IND
PRIZE DISTRIBUT
VALEDICTORY FUN

కరకగూడెం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): కరకగూడెం ఏజెన్సీ ప్రాంతాల నుండి పేద చదువులు చదవడమే గొప్ప అనుకుంటే అది తప్పు అని రుజువు చేస్తూ. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ లో గోల్ మెడల్ సాధించింది దుర్గ భవాని, కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గోసంగి శంకర్, సుజాత దంపతుల కుమార్తె దుర్గాభవాని. లాల్ బహుదూర్ పీజీ కాలేజీలో ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ జాయిన్ అయి కాలేజీ టాపర్ గా నిలిచి గోల్ మెడల్ సాధించడంతో వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన దుర్గా భవాని గోల్ మెడలో సాధించడంతో గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఒక మహిళ, మరింత ఉన్నత స్థానానికి చేరాలని మరెన్నో లక్ష్యాలు సాధించి తమ కుటుంబానికి అండగా ఉండాలని ఆకాంక్షించారు.

ఇల్లందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట

6వ రోజు చేరిన గుడిసె వాసుల నిరవధిక దీక్షలు
– అడవుల్లో జంతువులకు నీలంఅందించడానికి చెక్ డ్యాములు కడుతున్న ప్రభుత్వం
– మూడు సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారికి కనీస వసతులు కల్పించరా

నిరసన దీక్షలు
CPM

ఇల్లందు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ఇల్లందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా ఇల్లందు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు అందులో భాగంగా మంగళవారం ఇల్లందు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ నబీ తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు మంగళవారం దీక్షను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందు మండలం రాజీవ్ నగర్ శివారు ప్రాంతంలో గత మూడేళ్ళు గా గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు త్రాగునీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గత ఆరు రోజులుగా సీపీఎం పార్టీ అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలు చేపట్టామని మా గోడు పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ స్థలంలో ఒక సారి హాస్టల్ కడతామని, మరోసారి మున్సిపాలిటీ పార్కు ఏర్పాటుకు ఇచ్చారని, ఇంకో సారి మార్కెట్ కోల్ స్టోరేజ్ కు కేటాయించారని చెబుతూ గుడిసె వాసులకు గ్రామ పంచాయితీ త్రాగు నీరు, ఇంటి నంబర్లు, మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు ఉపక్రమించిందని వాపోయారు.అడవులలో జీవిస్తున్న జంతువులకు త్రాగు నీటి కోసం చెక్ డ్యా ములు కడుతున్న ప్రభుత్వం మనుషులు మూడేళ్ళు గా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న కనికరం చూపని దుస్తితి ఏర్పడ్డది అన్నారు.ఇప్పటికైనా తహశీల్దార్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దీక్షలలో దారావత్ రాందాస్, వైకుంఠం,సరిత, వెంకన్న, వీరస్వామి,వీరభద్రం, పాషా,హుస్సేన్,సాంకు,కౌసల్య, ఖైరున్,మలేఖ, రమణ, కేస్యా,అమ్మి, ప్రమీల, పద్మ, కాంతి, సంతోష, శాంత,కాంతి,శంకర్, సుధాకర్,ఉపేందర్, హేమ్లి, తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న పోడుభూములకు పట్టాలివ్వాలి

– ' సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండపల్లి శ్రీధర్

అన్నపురెడ్డి పల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సాగులో ఉన్న పోడుభూవములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆద్వర్యంలో పోడు సాగుదారులు తహసీల్దార్ వర్స రవికుమార్ కు వినతిని సమర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోడుసాగులో గిరిజన, గిరిజనేతరులు ఉన్నారని, వారందరికి హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. సర్వే చేసిన పోడుభూములన్నింటికి పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఐలూరి రాంరెడ్డి, మండల నాయకులు పెద్దిని 'వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, తిరుమలయ్య, పోడుసాగుదారులు ప్రతాప్, చింతల భోపాల్, ఉప్పతల గోపాల్, చల్లా క్రిష్ణ, ఏ బాలు, సాల వెంకన్న, బత్తుల రాంబాబు, దేవుళ్ల గోవర్ధన్, రామిశెట్టి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ డాక్టర్ వినిత్‌ని కలిసిన రాష్ట ఆదివాసి జేఏసీ నాయకులు

BHADRA
KOTHAG

ములకలపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : రాష్ట్ర ఆదివాసి జేఏసీ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని సోయం గంగులగూడెంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 241 కొంత భూమిలో 2022 సంవత్సరంలో నివాస గృహాలు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. మండలం పూర్తిగా ఏజెన్సీ ఏరియాలో ఉన్నందున 1/70 చట్టం, పేసా చట్టం, 5వ షెడ్యూల్డు ఏరియా అమలులో ఉన్నందున గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలుచేయాలని కోరారు. కొంతమంది పాల్వంచకు చెందిన గిరిజనేతరులు తప్పుడు డాక్యుమెంట్లతో తప్పుడు పట్టాలు పొంది సర్వే నెంబర్ 241 సబ్ డివిజన్ నెంబర్లు చూపిస్తూ సుమారు 40 ఎకరాలు 241/6, 241/1/2 241/1/3/4, 241/5 లో అధికారులను పక్కదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయంలో హైకోర్టును ఆశ్రయించినట్లు గుర్తుచేశారు. ఆదివాసీ సంఘం నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, అకేసులను ఎత్తివేయాలని ఎస్పీని కోరారు. కార్యక్రమంలో ఊకే ముక్తేశ్వరరావు, బాడిశ బిక్షం దొర, సోయం బాబురావు, అరెం ప్రశాంత్, సోయం కృష్ణ కుమార్, పద్దం నాగరాజు, కొంద్రు శ్రీరాములు, ఊకే బుల్లి బాబు కొంద్రు పద్మ, ఊకే పెద్దమ్మాయి, పాల్గొన్నారు.

మెడిటేషన్ యోగాపై అవగాహన సదస్సు

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని మర్కోడు ఆరోగ్య ఉప కేంద్రం సబ్ సెంటర్లో మంగళవారం ఆరోగ్య మేళా పురస్కరించుకొని బీపీ షుగర్ రోగస్థులకు మెడికేషన్, యోగ తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎమ్ఎల్ హెచ్ పి స్టాఫ్ నర్స్ రేవతి మాట్లాడుతూ ఆరోగ్య మేళా ఉద్దేశించి బిపి సుగర్ రోగస్థులకు మెడికేషన్ యోగ తదితర అంశాలపై అవగాహన కల్పించామన్నారు అందరు ఈ యొక్క యోగక్షేమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, ఆశవర్కర్లు భారతి, రాంబాయి, పద్మ, తదితరులు పాల్గొన్నారు

మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలి

తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి మాటలు నీటి మీద రాతలు ఒకటే ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి – ఫిబ్రవరి 16న ఇల్లెందులో ప్రదర్శనను జయప్రదం చేయండి. కొక్కు సారంగపాణి

ఇల్లందు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ఇల్లందు భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ నగర్ లో కూలీ పనులకు వెళ్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కొక్కు సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు పాత రుణాలను రద్దుచేసి, కొత్తగా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలని, ప్రతి సభ్యురాలికి 10 లక్షల రూపాయల లోను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న ఇల్లెందులో జరిగే ప్రదర్శనకు ఐకెపి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుసారంగపాణి పిలుపునిచ్చారు. ఇల్లెందు. స్వయం సహాయక సంఘాలు కేసీఆర్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. వడ్డీ లేని రుణాలు ఇస్తామన్న ముఖ్యమంత్రి మాటలు నీటి మీది రాతలుగా మిగిలిపోయాయని నిందించారు. పొదుపు సంఘాలన్నింటికీ 20 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ఇవ్వాలని, అభయాస్తం పింఛన్ పథకం పునరుద్ధరించాలని, జనశ్రీ, ఆమాద్మీ బీమా యోజన పథకాలను కొనసాగించాలని, శ్రీనిధి మహిళా బ్యాంకులను గ్రామ పరిధిలోని ఏర్పాటు చేయాలని, మహిళలాదరికీ ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల ఉద్యోగులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని, గ్రామ సంఘ సహాయకులకు, బుక్ కీపర్లకు 10వేల రూపాయల గౌరవ వేతనంఇవ్వాలని,ప్రతి సభ్యురాలికి పది లక్షల రూపాయల లోను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్స్ పరిష్కారానికి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ,భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న ఇల్లెందులో జరిగే ప్రదర్శన,సభకు మహిళలు అధికసంఖ్యలో కదిలి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇల్లందు సింగరేణి జెకె5 ఉపరితల్ల గనిని సందర్శించిన సమాచార హక్కుచట్టం కమిషనర్ గూగులోత్ శంకర్ నాయక్

ఇల్లందు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఉపరితల గనిని సోలార్ పవర్ ప్లాంట్ ను మంగళవారం సమాచార హక్కు చట్టం కమిషనర్ గుగులోత్ శంకర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు జెకే ఉపరితల గనిని సందర్శించి అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బొగ్గుకు పుట్టిన ఇల్లు అయినటువంటి ఇల్లందు ఏరియాలోని ఉపరితల గనిని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.తెలంగాణా రాష్ట్రంలో అనేక వనరులు ఉన్నాయని వాటిలో బొగ్గు ఒకటని, బొగ్గు ఉత్పత్తి గురించి సామజిక మాధ్యమాలలో మాత్రమే చూసానని,మొదటిసారి నేరుగా చూడడం చాలా సంతోషం కలిగించిందని,రాష్ట్ర అభివృద్ధి లో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తుందని కొని యాడారు.తదుపరి ఏరియాలోని 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించి అక్కడ పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, గని మేనేజర్ పి.పూర్ణ చందర్, ఆరెం వెంకటేశ్వర్లు డిప్యూటీ మేనేజర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు పౌష్టికారం(మిల్లెట్ ఫుడ్) పంపిణీ

ములకలపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మట్ల నాగమణి అధ్యక్షతన అంగన్వాడీ టీచర్ల ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించడం జరిగింది. దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలని,బాలింతలకు పౌష్టిక ారం అందజేయాలని అలాగే అంగన్వాడీ కేంద్రాలలో అన్ని రికార్డులు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు మిల్లెట్ ఫుడ్ పంపిణీ కార్యక్రమం ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ మెహర చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది.గర్భిణీలకు, బాలింతలకు మరియు 3 నుండి 6 సం,, పిల్లలందరికి ఈ ఫుడ్ పంపిణీ చేయవలసి ందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమ ంలో సూపర ్వైజర్లు నాగమణి,సామ్రాజ్యం ,మాధవి ,జ్ఞానసుందరి మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ స్నేహలత

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు మౌలిక వసతులు తరగతి గదుల్లో అవసరమాగు సౌకర్యాల దృష్ట్యా ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టి పాఠశాలల అభివృద్ధికి లక్షల రూపాయలు కేటాయించగా ఆ పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత పరిశీలించారు మండల పరిధిలోని పిండిప్రోలు జల్లేపల్లి పాతర్లపాడు సుబ్లేడ్ గ్రామాల్లో ఆమె పనులను పరిశీలించారు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత విద్యా కమిటీ చైర్మన్ లను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం ఎంపీఓ రాజేశ్వరి మన ఊరు మనబడి ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ శ్రీకాంత్ జల్లేపల్లిఉప సర్పంచ్ భాష బోయిన వీరన్న విద్యా కమిటీ చైర్మన్ పరికపల్లి చంద్రశేఖర్ పప్పుల ప్రసాద్ హై స్కూల్ లు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏదుళ్ళ చెరువు గ్రామ కేంద్రంగా కంటి వెలుగు వైద్య రెండో దశ ప్రారంభించిన ఎంపీపీ

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : తిరుమలాయపాలెం మండలం పరిధిలోని ఏదుళ్ల చెరువు గ్రామపంచాయతీలో పి హెచ్ సి తిరుమలాయపాలెం వైద్య శాఖ ఆధ్వర్యంలో రెండోవ విడత కంటి వెలుగు శిబిరా కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ కంటి వెలుగు వైద్య శిభిర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్₹ మాట్లాడుతూ ₹మార్మూల గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరాల ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించీ అర్హులైన వారికి వైద్య చికిత్స, కళ్లద్దాలు తదితర సమాగ్రీలు ఇవ్వడం జరుగుతుందని, స్థానిక ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు కంటి వెలుగు కార్యక్రమాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం మన మండలంలో నూరుశాతం విజయవంతం కావాలని, ఈ వైద్య శిబిరంలో ప్రజలందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, శిబిర కేంద్రంలో సౌకర్యాలు, సదుపాయాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్నీ విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక వైద్య అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,పిహెచ్ సీ వైద్యాధికారి రామారావు, స్థానిక సర్పంచ్ బి. మౌనిక , జెడ్పీటీసీ బెల్లం. శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు షేక్.సైఫుద్దీన్, పంచాయతీ కార్యదర్శి ,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధ్యాపకురాలికి డాక్టరేట్

భద్రాచలం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాల లో రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేయుచున్న వెల్లకి రాగసుమకి గీతం యునివర్సిటీ' నుండి 'డాక్టరేట్' అందుకున్నారు. 'సింథసిస్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ మాంటీ కాన్సర్ మాకివిటీ ఆఫ్ డ్రగ్స్' అనే అంశముపై పరిశోధన చేసి ఈ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు భద్రయ్య శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అజ్ఞాపకావరులు డాక్టర్. రాఘసము నినిసన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

– సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను వారం రోజులపాటు నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్రంలో గిరిజన బంజారా ఉద్యోగులు ఉపాధ్యాయులు లక్షల సంఖ్యలో ఉన్నారని, సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి దాని నిర్వహణకు అయ్యే ఖర్చును ప్రభుత్వ భరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇస్లావత్ రాందాస్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు బద్రు నాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు భాను, నాగరాజు నాయక్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలని ఎంపీడీవోకు వినతి

కారేపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): అప్పు తెచ్చి అభివృద్ధి పనులు చేస్తే సకాలంలో బిల్లులు రాక తిప్పలు తప్పడం లేదని పెండింగ్లో ఉన్న ఎనిమిది నెలల బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం సింగరేణి మండల అభివృద్ధి అధికారి ఎం చంద్రశేఖర్ కు మండల సర్పంచులు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంగారావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంగారావు మాట్లాడుతూ అభివృద్ధి చేయాలనే తపనతో పనులు చేశామని 8 నెలల నుంచి చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తీవ్రమైన ఆర్థిక, మానసిక వేదనను అనుభవిస్తున్నామన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నామని, రోజువారి ట్రాక్టర్ కు డీజిల్ పోయించే పరిస్థితి సైతం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని 41 పంచాయతీలలో అధికంగా యువ సర్పంచులు ఉన్నారని అభివృద్ధి చేయాలనే తపన ఉన్నా సకాలంలో బిల్లులు చెల్లించక ప్రభుత్వాలు చేతులు కట్టేస్తున్నాయన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక, ఇటుపక్క అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేయలేక రాష్ట్రంలో అనేక మంది సర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకున్న దాఖలాలు ఉన్నాయన్నారు. ఇది ఇలాగే కొనసాగితే మండలంలో సైతం ఈ పందా మొదలైన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వానికి వెంటనే తమ వినతి పత్రాన్ని పంపించి బిల్లులు విడుదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నియమ నిబంధనలు పాటించని ప్రవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాండీఈవో సోమశేఖర్ శర్మ

– నారాయణ యజమాన్యానికి బిల్డింగ్ యజమానికి మధ్య తలెత్తిన వివాదం

– అద్దె చెల్లించాలి అంటూ గేట్లకు ఆఫీస్ రూమ్ కు తాళం వేసిన యజమాని

మధిర టౌన్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): నారాయణ స్కూల్ ను డీఈఓ సోమశేఖర్ మంగళవారం సందర్శించారు. నారాయణ స్కూల్ సెలవు పైన విద్యార్థుల తల్లిదండ్రులు డీఈవో సోమశేఖర్ శర్మకు తెలియజేయగా వారి స్పందించి వెంటనే మధిర స్కూల్ వద్దకు చేరుకొని సమస్యకు గల కారణాలు తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన దృష్ట్యా యధావిధిగా బుధవారంనుండి స్కూల్ నడవవాలంటూ యాజమాన్యంకు ఆదేశాలు జారీ చేశారు. యజమాని స్కూల్ కి తాళం వేయడంతోనే సెలవును ప్రకటించినట్లు వారు తెలుసుకొని ప్రస్తుతం స్కూల్ కి సంబంధించిన అనుమతులు ఎవరు ఉంటే వారు స్కూలును విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నడపవలసిందిగా తెలియజేశారు. జిల్లాలో ఉన్న నిబంధనల పాటించని ప్రైవేట్ యాజ మాన్యంపై చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా మధిరలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని స్కూళ్లపై తక్షణమే చర్య తీసుకోవాల్సిందిగా ఎంఈఓ వై ప్రభాకరావును ఆదేశించారు. సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించిన డీఈవో సోమశేఖర్ శర్మకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలను తెలియజేశారు.

సైక్లింగ్తో ఆరోగ్యవంతమైన జీవితం

–మెడికల్ ఆఫీషర్ కనకం తనూజ

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ప్రతి రోజు సైక్లింగ్ చేయటం వల్ల అనారోగ్య సమస్యలు తీరి, ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని మెడికల్ కనకం తనూజ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సైక్లోతాన్(సైక్లింగ్)ను ఆమె లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి మనిషి సైకిల్ తొక్కడం వల్ల చాలా వరకు కోలస్ట్రాల్ సమస్యలు తీరుతాయన్నారు. ఆరోగ్యపరంగా సమస్యలు రాకుండా కాపాడుకోగలుగుతామన్నారు. సగటు జీవితకాలం రేటు క్రమంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయులు మంజుశ్రీ, నరసింహరావు, లక్ష్మణ్, జీవిత, వైద్య సిబ్బంది ఇమామ్, పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ జడ్జికి అభినందనలు తెలియజేసిన ఆర్యవైశ్యులు

మధిర,ఫిబ్రవరి 14 (మనం న్యూస్): శిథిలావస్తకు వచ్చి కోర్టు నిర్వహణ చేయలేక మధిర పశువుల హాస్పిటల్ లో కోర్టు నిర్వహించబడుతుంది. సదరు విషయాన్ని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి. ధీరజ్ కుమార్ ఖమ్మం జిల్లా జడ్జి డాక్టర్ టి. శ్రీనివాసరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన కోర్టు భవనానికి 21 కోట్లు మంజూరు అవటానికి కృషి చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ధీరజ్ కుమార్ కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు మరియు మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల వెంకట పురుషోత్తమరావు, మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగుండ్ల నరసింహమూర్తి, అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, విద్యా కమిటీ చైర్మన్ వంగవేటి రాజశేఖర్, కాజా చక్రధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తహసిల్దార్కు వినతి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంగళవారం స్థానిక జర్నలిస్టులు తాసిల్దార్ డి పుల్లయ్యకు వినతి పత్రం అందించారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు యాజమాన్యాలు ఎలాంటి వేతనాలు చెల్లించటంలేదని,మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారని వారికీ వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఇటీవల కాలంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం పర్యటన లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే ఇప్పటికైనా అధికారులు వర్కింగ్ జర్నలిస్టులకు మహ్మదాపురం గ్రామపంచాయతీలోని సర్వేనెంబర్ 189 లో ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని మంగళవారం మండల తహసిల్దార్ డి పుల్లయ్యకు జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్తా పత్రిక రిపోర్టర్ మేకల నాగరాజు, మనం పత్రిక రిపోర్టర్ పప్పుల శ్రీను, విజయ్ కుమార్, పెన్ పవర్ పత్రికా రిపోర్టర్ కొలిశెట్టి వేణు, గొర్రెపాటి శ్రీశైలం, ఎల్ ప్రవీణ్ కుమార్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

భావితరానికి చట్టాలపై అవగాహన తప్పనిసరి

– ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్టిఐ అవగాహన సదస్స

కారేపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : దేశానికి భావి భారత పౌరులుగా ఉన్న ఈ తరం యువత, విద్యార్థులు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ప్రైవేట్, కార్యాలయాలలో సమాచారంతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. తగు సమాచార నిమిత్తం ఆర్టిఐ ద్వారా తగిన సమాచారాన్ని పొందవచ్చు అన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 30 రోజులలో తగిన సమాచారం అందించాలని లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని హక్కు ఉంటుందన్నారు. వివిధ శాఖ సెక్షన్ల పై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తూమాటి శ్రీనివాస్, కారేపల్లి ఎస్సై పి. రామారావు, ఎం పి ఓ రాజారావు, ఆర్ ఐ నరసింహారావు, ఎన్ఎస్ఎస్ విభాగం సభ్యులు దుర్గాప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ ను కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

వైరా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాము

– ఎమ్మెల్యే రాములు నాయక్ – స్థలాన్ని పరిశీలించి కేటాయించిన తాసీల్దార్ అరుణ

వైరా టౌన్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : గత 6 రోజులుగా ఇళ్ళ స్థలాల కోసం దీక్షలు ,ఆందోళనలు చేస్తున్న శిబిరానికి వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తాసీల్దార్ అరుణ,అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధుల తో కలిసి రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని సందర్శించి ఇళ్ళ స్థలాలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అంతే గాక వైరా లో ఉన్న ప్రభుత్వ భూముల్లో జర్నలిస్టుల కోసం అనువైన భూమిని కేటాయించాలని ఆదేశించారు. ఆ మేరకు వెంటనే ఆర్ ఐ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ రంగం లో దించి లయన్ విద్యా నగర్ లో ఖాళీగా ఉన్న సుమారు రెండు యకారాల స్థలాన్ని కేటాయించుటకు ఎట్టి అడ్డంకులు లేవని చెప్పటం తో జర్నలిస్టుల బృందం కూడా అట్టి స్థలాన్ని తీసుకోవటానికి అంగీకరించింది. ఆ మేరకు మంగళ వారం సాయంత్రం దీక్ష చేస్తున్న జర్నలిస్టులకు ఎమ్మెల్యే నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప జేశారు. జర్నలిస్టులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో ఎంపీపీ వేల్పుల పావని, జడ్ పి టి సి నంబూరి కనకదుర్గ జడ్ పి కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ అహమ్మద్, దిశా జిల్లా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున రావు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు మునిసిపల్ కౌన్సిలర్స్ సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు,మేడా సూర్య ప్రసాద్, ఎక్కిరాల శ్రీనివాసరావు, భూక్యా శ్రీనివాసరావు,నందిగామ మనోహర్, గద్వాల రవి,ఏపూరి రాజారావు, డి శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహన్ రావు, మేడా సంపత్ ఆది శ్రీ కాంత్, వసంత రావు, ఎం వినోద్, గోవింద్, నరసింహా రావు,అతావుల్లా, తదితరులు పాల్గొన్నారు.

హయ్యర్ పెన్షన్ అమలుపై ఆర్టీసీ యాజమాన్యం స్పష్టతనివ్వాలి

– ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ – బస్సుల కొనుగోలు కోసం ఆర్థిక సహకారం విషయంలో ప్రభుత్వం స్పందించాలి.

– కార్మికుల పై పెంచిన పని భారాన్ని తగ్గించాలి, వేధింపులు ఆపాలి.

– ఆర్టీసీల రక్షణ కోసం దేశవ్యాప్త ఆర్టీసీల పరిరక్షణ వారాన్ని జయప్రదం చేయండి.

– తెలంగాణ ఆర్టీసీ పరిరక్షణ కోసం అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.

– ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు.

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ఆర్టీసీ కార్మికులకు హయ్యర్ పెన్షన్ విషయంలో,ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ కు ఆర్టీసీ కార్మికులు ఎంత చెల్లించాలి,కార్మికులకు వచ్చే పెన్షన్ ఎంత అనే విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పష్టత నివ్వాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటీయు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి సమావేశ మందిరంలో బాణాల రాంబాబు అధ్యక్షతన ఏర్పాటైన రీజినల్ జనరల్ బాడీ సమావేశంలో వజ్రాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికులకు అమలు చేయవలసిన రెండు వేతన సవరణలు,స్క్రాప్ బస్సులో స్థానంలో కొత్త బస్సులు కొనడానికి సహకారం విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సహకరించాలని కోరారు.యాజమాన్యం పెంచిన కిలోమీటర్లు, పనిభారాలు తగ్గించాలని,కార్మికులపై వేధింపులు ఆపాలని,ప్రయాణికుల అవసరాల మేరకు బస్సుల సంఖ్యను పెంచాలని,అన్ని రూట్లలో బస్సులు నడపాలని కోరారు.తెలంగాణ ఆర్టీసీ రక్షణ కోసం ఆర్టీసీ లోని కార్మిక సంఘాలన్నీ సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని,కేంద్ర ప్రభుత్వ రవాణా విధానం మూలంగా ఆర్టీసీలు నష్టాల పాలవుతున్నాయని అందువల్ల దేశవ్యాప్తంగా ఆర్టీసీల రక్షణ కోసం జరుగుతున్న ఆందోళనలో భాగంగా మార్చి నెల 12 నుండి 19వ తేదీ వరకు జరిగే ఆర్టీసీ పరిరక్షణ వారాన్ని జయప్రదం చేయాలని ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు.ఖమ్మం రీజయన్ లో సర్వీసులు పెంచడం ద్వారా ఖమ్మం రీజియన్ నుండి ఇతర రీజియన్ లకు బదిలీపై వెళ్ళిన డ్రైవర్లు,కండక్టర్లు అందరినీ తిరిగి ఖమ్మం రీజియన్ కు రప్పించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.దేశవ్యాప్త రవాణా రంగ కార్మికుల పని పరిస్థితులు,ఆర్టీసీల పరిస్థితులు అనే అంశంపై జాతీయస్థాయి సమావేశాన్ని హైదరాబాదులో నిర్వహించడం కోసం సహకరించిన ఆర్టీసీ కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న భారత కార్మిక సంఘాల కేంద్రం(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ,సంక్లిష్టమైన రాజకీయ పరిస్థితులు ఉన్నాయని,రాబోయేది ఎన్నికల కాలమని,ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం,రావలసిన వేతన సవరణలు,పని పరిస్థితులను మెరుగుపరాల్సిన బాధ్యత ప్రభుత్వానికి తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులతో, పెరిగిన పని భారాలతో ఇబ్బంది పడుతున్న కార్మికుల్ని వెతుక్కుంటూ నాయకులు వచ్చే కాలం వస్తుందని ,అప్పటివరకు కార్మిక వర్గానికి ఆర్టీసీ నాయకత్వం ధైర్యం చెప్పాలన్నారు.పోరాటాల జిల్లా ఖమ్మం రీజియన్ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రసంగిస్తూ,ఆందోళన,అశాంతితో ఉన్న కార్మికులకు భరోసా ఇవ్వాలని వారికి అండగా ఉండాలని రాష్ట్ర జెఏసి పిలుపుల్ని ఖమ్మం రీజయన్లో సంఘాల సమన్వయంతో మరింత జయప్రదం చేయాలని సూచించారు.సమావేశంలో పాల్గొన్న రీజనల్ లోని ఆరు డిపోల కార్యదర్శులు డిపోలలో పని పరిస్థితులు తెలియజేస్తూ పెరిగిన పని భారాలతో కార్మికులు తీవ్రమైన ఆందోళన,అసంతృప్తితో ఉన్నారని సమావేశం దృష్టికి తెచ్చారు.యాజమాన్యం నియమించిన సంక్షేమ మండళ్ళు కార్మిక సమస్యలు పరిష్కరించిన దాఖలాలు లేవని అన్నారు. ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ ప్రసంగిస్తూ డిపో కమిటీలన్నీ సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని కార్మిక వర్గానికి అండగా ఉండాలని సూచించారు ఖమ్మం డిపో కార్యదర్శి గుండు మాధవరావు సంతాప తీర్మానం పెట్టగా మౌనం పాటించి మృతులకు నివాళులర్పించిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటే శ్వర్లు,రీజియన్ కోశాధికారి ఎస్.కే.పర్వీన్, ప్రచార కార్యదర్శి తోకల బాబు,నాయకులు వేము జాకబ్,కుడుదల వెంకన్న,చింతలచెరువు వెంకట కృష్ణారెడ్డి, కూరపాటి రామారావు,భూక్యా బాలకృష్ణ మహిళా కన్వీనింగ్ కమిటీ నాయకులు ఎస్.రమాదేవి,డి.సరిత,కె.పద్మ,బుగ్గవీటి లింగమూర్తి,గుర్రం రామారావు,షేక్ నసీరుద్దీన్, పగిళ్లపల్లి నరసింహారావు, సిరిపురపు సీతారామయ్య పాల్గొన్నారు.

RTC
SWF
CITU
AIRTWF
జనరల్ బా సమావేశము
TS

మంచి దృక్పదమే విజయానికి సోపానం

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు

ఖమ్మం, ఫిబ్రవరి 14 (మనం బ్యూరో) :

మంచి దృక్పథంతో ఏదైనా పనిని ప్రారంభిస్తే విజయం ఖచ్చితంగా వరిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తిడాక్టర్ టి.శ్రీనివాసరావు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైన సందర్భంగా న్యాయమూర్తి మంగళవారం న్యాయ సేవాసదన్ లో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అభినందించటం వలన పని చేసిన వారు ఇంకా ఎక్కువ కష్టపడతారని పని చేయని వారు స్ఫూర్తి పొందుతారని ఆయన అన్నారు. అటెండర్ నుంచి అధికారి వరకు ప్రతి ఒక్కరూ చేసిన కృషి ఫలితం గానే అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించినట్లు ఆయన అన్నారు.అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్. డానీ రూత్ మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి దిశా నిర్దేశనం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.–న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్‌పాషామాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో 153 సివిల్ కేసులు పరిష్కారం అవటం ఆనందదాయకం అన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ ఇకముందు కూడా లోక్ అదాలత్ల విజయానికి న్యాయవాదుల నుంచి సహకారం ఉంటుందన్నారు... అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇతర న్యాయమూర్తులను, పోలీసు అధికారులను, న్యాయవాదులను భీమా కంపెనీ అధికారులను న్యాయశాఖ సిబ్బందిని సన్మానించారు.కార్యక్రమంలో న్యాయమూర్తులు డి. రాంప్రసాదరావు, ఎం అర్చనా కుమారి, వి, అపర్ణ, –ఎన్ అమరావతి, కే ఆషారాణి ఎన్ శాంతి సోని, ఆర్ ఆశాలత న్యాయవాదులు ఎం నిరంజన్ రెడ్డి, బి –గంగాధర్, ఆర్ హరి ప్రసాద్, జి హరేందర్ రెడ్డి, కె రామారావు, వీరేందర్ జసీతారామారావు, ఎస్ రాంబాబు భీమా కంపెనీ అధికారులు కే సంధ్య, ఈ మహేష్, వార్తాపత్రికలకు సంబంధించిన లీగల్ కంట్రిబ్యూటర్లు జిల్లా కోర్టు పరిపాలనాధికారి సూర్యనారాయణ నాజర్ కె రాజే శ్యాం, సాంకేతికాధికారి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహావేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి , ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సత్తుపల్లి పట్టణం, ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన బండారు రామరావు గారి కుమార్తె నీహారిక – నరేంద్ర రెడ్డి ల వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గారు. వీరితోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, కౌన్సిలర్ చాంద్ పాషా, మదీనా పాషా, కో ఆప్షన్ సభ్యులూ తడికమల్ల ప్రకాశ్ తదితులున్నారు.

ఆర్థిక లావాదేవీలపై అప్రమత్తత అవసరం : కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి): సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా పెరుగుతున్న తరుణంలో ఆర్థిక లావాదేవీలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. మంగళవారం రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో లీడ్ బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు - 2023 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి 2 కిలోమీటర్ల వాకథాన్ ను ప్రారంభించారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు జరిగిన ఈ వాక్ తాన్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2023లో భాగంగా ప్రతి ఒక్కరూ పొదుపు సూత్రం పాటించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకి పెరుగుతున్న తరుణంలో మోసాలు కూడా అదే విధంగా పొంచి ఉంటాయన్నది మర్చి పోరాదన్నారు. బ్యాంకు లావాదేవీలలో వినియోగించే ఏటీఎం కార్డులకు వచ్చే ఓటీపీలను ఎవరికి చెప్పరాదని అదే విధంగా ఈమెయిల్ ఐడి లకు ఉండే పాస్వర్డ్ లను ఎవరికీ ఇవ్వరాదన్నారు.నిరక్షరాస్యతతో మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అదే విధంగా కొంతమంది మోసాలకు బలైపోతున్నారని ఏది ఏమైనా బ్యాంకు లావాదేవీలలో ఆర్థికపరంగా అప్రమత్తత అవసరమన్నారు. నిర్లక్ష్యం తగదని మోసపోయినప్పుడు తక్షణం సంబంధిత బ్యాంకులకు సమాచారం ఇవ్వడం ద్వారా రక్షించుకునే మార్గం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం అవసరమన్నారు జిల్లాలోని వివిధ గ్రామ పంచాయతీలు, మున్సిపల్ ప్రాంతాల్లో ఈ నెల 13 నుంచి 17 వరకు జిల్లాలోని అన్ని బ్యాంకుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత శిబిరాలు నిర్వహించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.ఆర్థిక మోసాలకు గురైన వారు 1930, 14448 టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్. సత్యనారాయణమూర్తి, జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి అనిల్ కుమార్ జిల్లా ఎఫిఎల్సీ కౌన్సిలర్ ఎస్. రమేష్, జిల్లా సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

మోదీ అదాని రహస్య ఒప్పందాలు బహిర్గతం చేయాలి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు

తొర్రూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బ్యాంకులు ఎల్ఐసి ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించలని పిలుపులో భాగంగా తొర్రూర్ ఎస్.బి.ఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నా ఉద్దేశించి ₹తమ్మెర విశ్వేశ్వరరావు₹ మాట్లాడుతూ ఆదాని ఆర్థిక సామ్రాజ్యం గాలి బుడగ లాంటిదని అది అవినీతి పునాదులపై నిర్మించిన సామ్రాజ్యం అని నిజమైన పెట్టుబడులు లేని సట్ట వ్యాపారం స్టాక్ మార్కెట్ ద్వారా నిర్మించబడ్డ వ్యాపారం అని హెడెన్ బర్గ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆదాని గుట్టు రట్టయిందని ఎల్ఐసి సంస్థ 80 వేల కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి 5300 కోట్లు ,నేషనల్ బ్యాంకు నుండి 7వేల కోట్లు, ఎస్బిఐ నుండి 25 వేల కోట్లు అనేక బ్యాంకుల నుండి ఆదాని కంపెనీలకు నరేంద్ర మోడీ ఆదేశాలతో అప్పులు ఇవ్వడం జరిగినది ఇప్పటికే వివిధ సంస్థల దగ్గర తీసుకున్న 10 లక్షల కోట్ల రూపాయలు ఆవిరైపోయాయని ఈ అవినీతిని నిర్మూలించకుంటే దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించి భారతదేశ భవిష్యత్తు దెబ్బతింటుందని ఆదోని గ్రూప్ ఆస్తులన్నీ వేలం వేసి దేశాన్ని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గట్టు శ్రీమన్నారాయణ, మండల సహకార దర్శులు బందు మహేందర్, మంగళపల్లి మల్లయ్య . వీరన్న, యకాంతం, గణపురం లక్ష్మణ్, యాకయ్య ,శ్రీనివాస్ ,కృష్ణ ,పి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

జనం గోస తీర్చడానికే బీజేపీ భరోసా యాత్ర..

తొర్రూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : ప్రజా గోస-బీజేపి భరోసా యాత్ర లో బాగంగా ఈ రోజు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక జి.పి.రోడ్,అంగడి మరియు కూరగాయల మార్కెట్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లను ఏర్పాటు చేయడం జరిగింది.బీజేపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అద్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ,మానుకోట జిల్లా ఇన్చార్జి కట్టా సుధాకర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రజాకంతక పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.కేసిఆర్ నిరంకుశ నియంతృత్వ పాలన వల్ల ప్రజలు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని తెలిపారు.వివిధ రకాల పన్నులు వసూలు చేసి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపి సామాన్య ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్న కేసీఆర్ కుటుంబ పాలన త్వరలో అంతం కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.కేసిఆర్ పాలన లో సాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతోంది అని తెలిపారు.తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అవుతుంది అని తెలిపారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి 40వేల కోట్ల రూపాయలు కేటాయించారు అని తెలిపారు.రాష్ట్రంలో అమలయ్యే ప్రతీ సంక్షేమ పథకం లో కేంద్ర ప్రభుత్వం వాటా సింహ భాగం ఉందని తెలిపారు.పేదల ఆరోగ్యం కోసం కేంద్రం ప్రకటించిన ఆయుష్మాన్ భారత్ పథకం రాష్ట్రంలో అమలు చేయకుండా కేసిఆర్ పేదల పట్ల నిరంకుశం గా వ్యవహరిస్తున్నాడు అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు భారత్ ను విశ్వ గురువు స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు.కరోనా కాలం నాటి నుండి నేటి వరకు దేశంలో ప్రతీ ఒక్కరి కి ఐదు కేజీల బియ్యం గోదుమలు వంటి నిత్యావసరాలు అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు.కేసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.బీజేపి కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలకుర్తి నియోజకవర్గ ప్రభారీ పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేయకుండా రైతులను మోసం చేస్తోన్న కేసిఆర్,లక్ష రూపాయల రుణమాఫీ హామీ మరిచి పోయి కేవలం రైతుబంధు మాత్రమే ఇస్తూ మిగిలిన అన్ని రకాల సబ్సిడీలు రాయితీలు ఎత్తివేయడం సిగ్గు చేటని తక్షణమే రైతులకు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు చీకటి మహేష్,సొడ రమేష్,రంగు రాములు, రాం మోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్,బొచ్చు సురేష్,బొమ్మనబోయిన కుమార్,పైండ్ల రాజేష్,జలగం రవి,గంధం రాజు,వినయ్ శర్మ, నూకల నవీన్,రాజ్ కుమార్, శ్రీకాంత్,యాకాంభరం, శివ, పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

బాలికలు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి : డాక్టర్ జ్యోతి

గార్ల, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి): బాలికలు గర్భాశయ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సమతుల్య ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని గార్ల ఆయుర్వేద వైద్యురాలు జ్యోతి కోరారు. మంగళవారంనాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలికల గర్భాశయ ఆరోగ్య సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ గోవిందరావు అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. జ్యోతి మాట్లాడుతూ బాలికలలో ఎక్కువగా వస్తున్న సమస్యలు రక్తహీనత, రుతు చక్రంలో మార్పులు ఎస్టిడి, పీ.ఎం.ఎస్. గర్భాశయ సమస్యలు రాకుండా తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. బాలికలు మంచి సమతుల్య ఆహారము పాలు ,గుడ్లు ,ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు .ఈ సందర్భంగా బాలికలకు ఆయుష్ ఆరోగ్యకరదీపిక పుస్తకాలను పంపిణీ చేస్తి ఆయుష్ వ్యవస్థపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో హెల్త్ స్టాఫ్ స్వరూప రాణి ,కళాశాల అధ్యాపకులు ఆనంద్ కుమార్, సురేష్ , జోగ్య ,రవీందర్, సోమన్న , టీ నాగేశ్వరరావు కళాశాల ఎన్ఎస్ఎస్పిఒ శ్రీనివాస్, సుజాత, స్రవంతి, పి నాగేశ్వరావు, నాన్ టీచింగ్ స్టాఫ్ విమల, అంబేద్కర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

యోగాను జీవితంలో దినచర్యగా అలవర్చుకోవాలి : డాక్టర్ అవినాష్

గార్ల, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి): ప్రతి ఒక్కరు యోగాను జీవితంలో ఒక దిన చర్యగా అలవర్చుకోవాలని ముల్కనూరు పిహెచ్ సి వైద్యులు అవినాష్ కోరారు. మంగళవారంనాడు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల గార్ల మండల వ్యాప్తంగా హెల్త్ మేళా (యోగ మరియు సైక్లోథాన్ ఈవెంట్) నిర్వహించారు. అందరం ఆరోగ్యంగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం మన మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని గవర్నమెంట్ హాస్పిటల్స్ మరియు అన్ని సబ్ సెంటర్స్ నందు ఈ యొక్క హెల్త్ మేళా (యోగ మరియు సైక్లోథాన్ ఈవెంట్) నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ప్రతినెల 14వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవినాష్ తోపాటు డాక్టర్ షాజియా సర్వత్, కంటి వెలుగు టీం డాక్టర్ తిరుపతి, డాక్టర్ నవీన్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ , స్టాఫ్ నర్స్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ , అన్ని సబ్ సెంటర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఐ శ్రీనివాస్‌ను అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి):ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ టోర్నీకి ఎంపిక అయన జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాస్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు. షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2022 ,క్రీడోత్సవాలకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సీఐ శ్రీనివాస్ గారు ఎంపికయిన సంధర్బంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారంనాడు అప్పర్ లోయర్, ట్రాక్ టి-షర్ట్ మరియు షూస్ అందించి అభినందించారు.తెలంగాణ పోలీస్ శాఖ తరుపున ఎంపిక అయి చండిఘడ్ లో ఈ నెల 20 నుండి 26 వరకు జరగనున్న అల్ ఇండియా పోలీస్ క్రీడోత్సవాలలో సీఐ శ్రీనివాస్ పాల్గొననున్నారు.

జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు...

– జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

కురవి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మంగళవారం కురవి వీరభద్ర స్వామి దేవాలయంలో ఈ నెల 18వ తేదీన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని నిర్వహించే జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సందర్శించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు.భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకొని బస్సు లు నడపాలన్నారు. దేవాలయం వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ త్రాగునీరు నిరంతరం సరఫరా జరగాలన్నారు. సురక్షిత త్రాగునీరు అందే విధంగా ఆర్.డబ్ల్యూ.ఎస్.శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సరఫరాలో లోపాలు తలెత్త కుండా సంబంధిత సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.కురవికి వచ్చే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనకుండా రహదారులు మరమ్మతులు చేయించాలని, బుష్ క్లియరెన్స్ చేయించాలన్నారు. వైద్య శాఖ అధికారులు క్యాంప్ లు ఏర్పాటు.చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఎంపిడిఓ మొబైల్ టీమ్ లు ఏర్పాటు చేసుకొని జాతరలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు.పోలీస్ శాఖ భారీగా బందోబస్త్ చేపట్టి జాతరను సజావుగా నడిపించాలని, అధికారులు సమన్వయంతో విధుల నిర్వహణ చేపట్టాలన్నారు. ఫైర్ శాఖ వాహనం ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలన్నారు. టెంట్స్ ,కుర్చీలు వేయించాలని, త్రాగునీరు భక్తులకు అందుబాటులో ఉంచాలన్నారు.స్నాన ఘట్టాలు వద్ద గజ ఈతగాళ్ళు సిద్ధంగా ఉంచాలన్నారు. భక్తులకు ప్రమాద సూచికలు, మార్గ దర్శకాల సూచనలు తెలిపే విధంగాకురవి దేవాలయ అభివృద్ధి పనులకి ముఖ్యమంత్రి హామీల ద్వారా వచ్చిన 5 కోట్ల నిధులతో 17 పనులు చేపట్టగా 14 పనులు పూర్తి అయ్యాయన్నారు. యాగశాల ను మినహాహించడం జరిగిందని, మిగిలిన 2 పనులలో రథశాల, గెస్ట్ హౌస్ లు నిర్మించాల్సి ఉండగా నిధులు సరిపోను లేకపోవడం వలన కమిటీ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు.ఉన్నతాధికారులు పర్యటనకు వచ్చినప్పుడు దైవదర్శనం లో తప్పనిసరిగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఆలయ మర్యాదలతో వేదపండితులు తో స్వాగతం పలికించి దర్శనం చేయించి శాలువతో తీర్ధ ప్రసాదాలు అందజేయాలన్నారు.ఈ జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో ఆలయ చైర్మన్ రాం నాయక్, కమిటీ సభ్యులు విజయ్, వెంకట రమణ, లక్ష్మీ రాజ్ నాయక్, ఎంపిటిసి చిన్నం భాస్కర్, 9వ వార్డు సభ్యులు నరసింహారావు, అధికారులు డి.ఆర్.డి.ఓ.సన్యాసయ్య, సిపిఓ సుబ్బారావు, విద్యుత్ అధికారి నరేష్, ఉద్యాన అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, డిపిఓ ధన్ సింగ్,మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి, ఈ.ఓ.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములు కబ్జాలు చేస్తున్న వారా ఖబడ్దార్..

– మానుకోట మున్సిపల్ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

– లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమా నాయక్..

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : మానుకోట లోని సర్వే నెం:281 లో జెన్నరెడ్డి నీరజ దేవి మరియు వారి కుమార్తె లు ఉష దేవి,ఉమాదేవి,శశికళ దేవి పేరు మీద 1965 నుండి 2012 వరకు ఉమాదేవి,ఉషదేవి,నీరజ దేవి పేర్ల మీద పట్ట వున్నది.. 281/ఛి లో శశికళ దేవి పేరు మీద 5ఎకరాల 20 గంటల భూమిని, తెలంగాణ పట్ట పాస్ బుక్ వచ్చిన తరువాత, 2020 నవంబర్ లో ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి గారి కుమార్తె పేరు మీద సురసాని లక్ష్మీ పూజిత రెడ్డి పేరు మీద అక్రమంగా అట్టి భూమిని ఎక్కించుకోవడం జరిగింది. 286 సర్వే నెంబర్ లో జన్నారెడ్డి లక్ష్మారెడ్డి పేరు నుండి జన్నారెడ్డి నీరజ దేవి తమ కుమార్తెల పేరు మీద 56 ఎకరాల భూమి ఉన్నది.. అట్టి భూముల్లో అరగజం కూడా చైర్మన్ రామ్మోహన్ రెడ్డి కి అమ్మలేదు.. అట్టి భూమిని కూడా అక్రమంగా ఎక్కించుకోవడం జరిగింది.. 281 ,286 సర్వే నెంబర్లో జన్నారెడ్డి నీరజ దేవి కుటుంబం , మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి గారికి ఎలాంటి భూమి అమ్మ లేదు.. అవసరమైతే వారి వివరణ కూడా తీసుకోవచ్చు ... రామ్మోహన్ రెడ్డి కొన్నది 285 సర్వేనెంబర్ లో జన్నారెడ్డి నరసింహారెడ్డి దగ్గర సుమారు 15 నుండి 20 ఎకరాల వరకు భూమి కొనుగోలు చేయడం జరిగింది.. అప్పటికి తను కొన్న భూమి 285 సర్వే నంబర్ కాక 286,281 లో అక్రమంగా సరిహద్దులు కన్నిలు బాధుకోడం జరిగింది.....ఆ తరువాత 2018 లో జెన్నారెడ్డి శశికళ దేవి గిరిజనుడు అయిన రాంబాబు కి 5 ఎకరాల 20 గంటల ఎకరాల భూమిని అమ్మడం జరిగింది.. రిజిస్ట్రేషన్ చేయడానికి వెళ్ళినప్పుడు అప్పటికే చైర్మన్ రామ్మోహన్ రెడ్డి తనకున్న అధికార బలం తో, తన కూతురు పేరున ఎలాంటి ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది.... ఎలాంటి ఆధారాలు లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారుల పైన సమగ్ర విచారణ జరిపి, రిజిస్ట్రేషన్ చేయించిన మున్సిపల్ చైర్మన్ పై వారి కూతురు పై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే గిరిజనులను సమీకరించి భారీ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమా నాయక్ అన్నారు.....పేద ప్రజలకు అందగా నిలవాల్సిన రక్షకబటులే కబ్జాకోరులకు సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... గిరిజనులు ఏం పాపం చేశారని భీమా నాయక్ అన్నారు.. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని అన్నారు,న్యాయం కోసం ఎక్కడిదాకా అయిన వెళ్ళడానికి గిరిజనులు సిద్ధంగా వున్నారు అని అన్నారు..గిరిజనులకు ,పేద ప్రజలకు అండగా ఉంటారని అసెంబ్లీ పార్లమెంటులకు పంపితే,ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.. ఇంకెంత మంది కౌన్సిలర్ రవి నాయక్ లాంటి వాళ్ళని పొట్టన పెట్టుకుంటారు అని అన్నారు.. ఇప్పటికైనా సామాజిక సంఘాలు వారికి అండగా నిలుద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పీఎస్ పార్లమెంట్ ఇంఛార్జి వినోద్ నాయక్, మంగిలాల్ నాయక్,వీరన్న నాయక్, భూ బాధితులు పాల్గొన్నారు...

పలు కుటుంబాలను పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : నేడు కురవి మండలం తట్టుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మట్ట చిన్న సైదులు గారి కుమారుడు నరేష్ ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన యాకూబ్ అలీ కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక యంపిటిసి పోతుగంటి వెంకన్న,బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మట్ట చిన్న సైదులు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

మానవతా విలువలు చాటుకున్న తొర్రూరు ప్రముఖులు....

తొర్రూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : గత నెలలో తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రముఖ వ్యాపారస్తుడు రేవూరి సోమయ్య గోడౌన్ పై నుండి ప్రమాదశాత్తూ పడి మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి మహేందర్(21) చనిపోయాడు. మండల జెడ్పీటీసీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్ చొరవతో గోడౌన్ యజమాని మృతుని కుటుంభానికి రూపాయలు 11 లక్ష రూపాయలు అంద చేయనైనది. ఇట్టి అమౌంట్ ఫిక్స్డ్ డిపాజిట్ చేసి కుటుంభానికి అంద చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన బారాస మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, స్థానిక ఎస్ఐ సతీష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, రైతు బంధు అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, నాయకులు తాళ్ళ పెల్లి రమేష్, పెరుమాండ్ల చక్రపాణి, మాటేడ్ మాజీ సర్పంచ్ పుష్పనాదం, నాయకులు దీకొండ భిక్షపతి బాలకృష్ణ, మల్లేష్ మరియు కుటుంబ సభ్యులు,బందువులు పాల్గొన్నారు.

అమర జవానులకు ఘన నివాళులు

పెద్దవంగర, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : దేశంలో సంచలనం రేపిన పుల్వామా దాడి ఘటనలో అమరులైన సైనికులకు భరతమాత ముద్దుబిడ్డలు నివాళులు నివాళులర్పించారు, మంగళవారం రోజున మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో గ్రామ యువజన సంఘం నాయకుడు భరత్ కుమార్ ఆధ్వర్యంలో 4 సంవత్సరాల క్రితం దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవానులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ పాకిస్తానీ ఉగ్రమూఖల దాడిలో వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువరని ఇదే వీర సైనికుల సేవలను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 14న వారికి ఘనమైన నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు, పుల్వామా దాడి ఘటన వీర జవానుల మరణం దేశానికి తీరని లోటు అని, కన్నతల్లి లాంటి భరతమాతకు కడుపు కోత పాకిస్తానీ ఉగ్రవాదులు మిగిల్చారని, భరతజాతి మొత్తం జీవితం ఉన్నంతకాలం వీర జవానుల వీరత్వాన్ని మరచిపోవద్దని, ఫిబ్రవరి 14 దేశానికి చీకటి రోజు అని పెద్దవంగర మండల హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు, అదేవిధంగా వడ్డేకొత్తపల్లి తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి మరియు యూత్ సభ్యులు వీర జవానులకు ఘనమైన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ప్రవీణ్, రాకేష్, బీరన్న,అనిల్ కుమార్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాల పనులను వేగవంతం చేయాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి): అభివృద్ధి పథకాల పనులను వేగవంతం చేయుటలో తహసీల్దార్ లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ లతో రెండు పడక గదుల ఇండ్లు, గ్రామ పంచాయతీ భవనాలకు, సబ్ సెంటర్ల కు స్థలాల కేటాయింపు పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సొంత స్థలాల్లో నిర్మించుకుంటున్న రెండు పడక గదుల ఇండ్ల ను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. మండలాలలో ఇండ్ల నిర్మాణాలలో వేగవంతం గా చేపట్టేలా పర్యవేక్షించాలన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించుకునేందుకు నిధులున్నాయని, స్థలాలను గుర్తించి ఎంపిడిఓ లకు అప్పగించాలన్నారు. 74 సబ్ సెంటర్స్ నిర్మించడం జరిగిందని, అదనంగా మరో 20 సబ్ సెంటర్స్ మంజూరు అయినందున స్థలాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతినెలా మీ సేవ సెంటర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తూ ధరణిలో తప్పులు దొర్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.10వ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అల్పాహారం అందించేందుకు దాతల సహకారం కోరాలని మార్చ్ 16 నుండి 21 వరకు పరీక్షలు జరుగానున్నాయని, విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా పర్యవేక్షించాలన్నారు.అదే విధంగా కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యంలేకుండా చర్యలు తీసుకోవాలని, నేరుగా పాఠశాలలకు వెళ్లి అందించాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యానభ్యసించే విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, శిక్షణ కలెక్టర్ పింకేశ్ కుమార్ మహబూబాబాద్, తొర్రుర్ ఆర్డీవోలు కొమరయ్య, రమేష్, 18 మండలాల తహసీల్దార్ లు కలెక్టర్ కార్యాలయం సెక్షన్స్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

ఇస్లామిక్ జల్సా సభను విజయవంతం చేయండి

–వాల్ పోస్టర్ ఆవిష్కరణ : మరిపెడ ముస్లిం సోదరులు

మహబూబాబాద్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): మరిపెడ మండల కేంద్రంలో హౌసింగ్ బోర్డు శివారులో మదర్సా – యే – ఇస్లామియా రౌజతుల్ బనాత్ ఎడ్యుకేషనల్ సొసైటీ బాలికల ఉర్దూ పాఠశాల ఆధ్వర్యంలో ఈ నెల 21న ఇస్లామిక్ గొప్ప బహిరంగ సభ వాల్ పోస్టర్స్, పాంప్లెట్స్ ను బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మౌలానా సాదిక్ హుస్సామి,హఫీజ్ సాజిద్ లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్సా-యే - ఇస్లామియా రౌజతుల్ బనాత్ బాలికల పాఠశాల స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది. గత పది సంవత్సరాలలో 14 మంది బాలికలు ఉర్దూ డిగ్రీకి సమానమైన ఆలీమ్ కోర్స్ పూర్తి చేశారన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఇస్లామిక్ బహిరంగ సభ (జల్సా) ఏర్పాటుచేసి ఆలీమ్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరిగింది అని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఇస్లామిక్ బహిరంగ సభ జల్సా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన హజరత్ మౌలానా పీఎం ముజమ్మిల్ సాహెబ్ ఈ జల్సాకు హాజరవుతున్నారని తెలిపారు. ఫిబ్రవరి 21 మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు అసర్ నమాజు తరువాత జల్సా ప్రారంభం అవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ఐదుగురు బాలికలు అలీమ్ కోర్సు కంప్లీట్ చేయడంతో వారికి సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ జల్సా కు మహబూబాబాద్, ఖమ్మం,వరంగల్, సూర్యాపేట జిల్లాల నుండి ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొంటారని అని అన్నారు. ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఉమర్ సాబ్, మదర్సా సదర్ కమిటీ సభ్యులు, మరిపెడ పట్టణ నవ యువకులు పాల్గొన్నారు.

పురుగు మందుల వ్యాపారులు నిబంధనలు పాటించాలి : ఏడిఏ లక్ష్మీనారాయణ

గార్ల, ఫిబ్రవరి 14 (మనం ప్రతినిధి): పురుగు మందుల వ్యాపారులు నిబంధనలు పాటించాలని, కలుపు మందులు రైతులకు అమ్మేటప్పుడు సరైన మోతాదు ప్రకారం ఇవ్వాలని ఏడిఏ ఎం.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారంనాడు మండల కేంద్రములో ఏడిఏ లక్ష్మీనారాయణ ఏఓ రామారావులు పురుగుల మందుల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కలుపు మందులు విక్రయించే వ్యాపారులు కలుపు మందులను రైతులకు సరైన మోతాదులో ఇవ్వాలని డోస్ ఎక్కువైతే పంటకు నష్టం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం వరి పంటలో సూక్ష్మ పోషకాలలో పాలు ఉండటం వలన వరి ఎదుగుదల లోపిస్తుందని నివారణకు సూక్ష్మ పోషకాలను పిచికారి చేయాలని రైతులకు సూచనలు చేశారు. పురుగు మందులకు సంబంధించిన ప్రొవిజనల్ సర్టిఫికెట్స్ ను లైసెన్స్ లో పొందుపరచిన పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని కలుపు మందులను డోస్ ప్రకారం ఇవ్వాలని ఏమైన సందేహాలు కల్గినప్పుడు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని డీలర్లకు సూచించారు.

శ్రీరామ్ సంతోష్ మృతదేహానికి పూలమాల వేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : పెద్దవంగర బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ సోదరుడు శ్రీరామ్ సంతోష్ మంగళవారం ఉదయం గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు, అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి కాలు విరిగిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షులు బానోత్ వెంకన్న, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల సారాంశం ఒక్కటే

– ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ బిషప్ యు. బాల

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్) : అన్ని మతాల సారంశం ఒక్కటేనని, అభాగ్యులకు అండగా నిలుద్దామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీఎం చర్చీల బిషప్ యు. బాల అన్నారు. మంగళవారం అయ్యన్నపాలెం అర్సీఎం చర్చీ వార్షికోత్సవం సందర్భంగా చంద్రుగొండ బస్టాండ్ సెంటర్ నుండి అయ్యన్నపాలెం వరకు క్రైస్తవులు సాంస్కృతిక ప్రదర్సనలతో బిషప్కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శాంతిమార్గంలోనే ప్రతి యొక్కరు పయనించాలన్నారు. ఇతరులను ప్రేమించటం ద్వారా మంచి మనుషులుగా తయారవుతారన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోషప్ పాఠశాల హెచ్ఎం ఇమ్మల్గా, చర్చీ పాస్టర్లు కె.రమేష్, ఏసురత్నం, సంఘ బాధ్యులు, క్రైస్తవులు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు , వంకాయలపాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పువ్వాడ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ఇంటి ఆడపిల్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడొద్దు అనే సంకల్పంతో ముఖ్యమంత్రివర్యులు నిర్ణయం తీసుకుని నిరంతరాయంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి సంక్షోభం వచ్చిన నేటి వరకు సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగకుండా ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా పథకాలు వచ్చేలా చేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలు దేశంలోనే ఎక్కడ లేవని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఆదర్శమని మంత్రి అన్నారు. మంత్రి వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డోరెపల్లి శ్వేత, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.